


2లో...

# దేశ్‌ముఖ్‌కు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత ఐలమ్మ

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 11, సెప్టెంబర్, 2023 16 పేజీలు


# తడిసి మోపెడు!


- ముందస్తుగా అభ్యర్థుల ప్రకటన
- 3 నెలల ముందు నుంచే ఖర్చు
- రోజుకు రూ.లక్షలలో ఖర్చు
- వరుస పండుగలతో మరింత భారం


**అధికారపార్టీ అభ్యర్థుల పరిస్థితి అటు మింగలేక... ఇటు కక్కలేక అన్నట్లుగా మారింది. తమకు టికెట్ వచ్చిందని సంతోషించాలో... ముందస్తుగా టికెట్ల కేటాయింపుతో మూడు నెలలపాటు ఖర్చును ఎలా తట్టుకోవాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. దీనికితోడు ఉమ్మడి జిల్లాలో ఒకరిద్దరు మినహా సిట్టింగ్‌లకే మళ్లీ టికెట్లు కేటాయించడంతో అసమ్మతి బాగానే కనిపిస్తుంది. అయితే అసమ్మతి నేతలను దారిలోకి తెచ్చుకునే బాధ్యతను అభ్యర్థుల మీదే బిఆర్ఎస్ అధిష్టానం పెట్టడం వారికి మరింత భారంగా మారింది. మూడు నెలలపాటు అందరినీ ఎలా మేనేజ్ చేయాలా అని వారు ఆందోళనకు గురవుతున్నారు.**

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

మూడు నెలల ముందుగానే ఎన్నికలకు సిద్ధమవుతున్న అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు క్షేత్రస్థాయిలో చుక్కలు కనిపిస్తున్నాయి. ఆ పార్టీ అభ్యర్థులందరికీ రోజువారీ ఖర్చు తడిసిమోపెడు కావడమే దానికి కారణం. వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు అధికార పార్టీ ముందుగానే అభ్యర్థులను ఖరారు చేసింది. ఉమ్మడి జిల్లాలో

2 లో..







## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

- 10వ తేదీ నుంచి 17వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**దేవరుప్పుల, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :**

భారతీయ జనతాపార్టీ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. రైతాంగ సాయుధ పోరాటంలో నాలుగువేల మంది కమ్యునిస్టులు అమరులైనారని అన్నారు. సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చాకలి ఐలమ్మ వర్థంతి 10వ తేదీ నుంచి 17వరకు అమరవీరుల సంస్మరణ వారోత్స వాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వారోత్స వాలు మతోన్మాది పార్టీలకు చెంపపెట్టు బావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఆదివారం పాలకుర్తి ఐలమ్మ సంస్మరణ సభ అనంతరం కార్యకర్తలతో బైక్ ర్యాలీగా మండలంలోని ధర్మాపురం గ్రామంలో దర్గ్యానాయక్‌ను పరామర్శించి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఉద్యమంలో పాల్గొన్న అంశాలపై చర్చించారు. థాన్‌నాయక్ స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం కామారెడ్డిగూడెం గ్రామంలోని షేక్ బందగీ స్మారక



2 లో..



2లో..

## ప్రజా సమస్యలపై పోరాటం

**ఎమ్మెల్యే సీతక్క**

గోవిందరావుపేట ప్రభాతవార్త:

ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ, ప్రజల కష్టాలను తీర్చాలని, ఒక ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా అధికార పార్టీపై పోరాటం చేస్తూనే ఉన్నానని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. గోవిందరావుపేట మండలంలోని పస్ర గ్రామంలో ఆదివారం



2లో..

## రైతాంగానికి పెద్ద పీట

- చిత్తశుద్ధితో సొసైటీలకు ప్రత్యేక హక్కులు
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని విద్యుత్ కోతలు గమనించాలి
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- అట్టహాసంగా పీఏసీఎస్ నూతన భవన ప్రారంభోత్సవం
- హాజరైన డీసీసీబీ చైర్మన్ మార్నేని..చైర్మన్ సీటులో సంపత్‌యాదవ్



2లో..

## ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు అందుకున్న సర్పంచులు

# తడిసి మోపెడు..!

### (మొదటి పేజీ తరువాయి..)

ఒకరిద్దరి మినహా అన్ని స్థానాలను సిట్టింగ్‌లకే కేటాయించింది.

నియోజకవర్గాలకు టికెట్లు ఖరారు చేయడంతో అభ్యర్థులంతా తమ నియోజకవర్గాలలో ప్రచారం మొదలు పెట్టాలని, ప్రతిరోజు ప్రజలలోనే ఉండాలని పార్టీ అధిష్టానం ఆదేశించింది. అలాగే అసమ్మతి నేతలను బుజ్జగించి దారికి తెచ్చుకునే బాధ్యత కూడా అభ్యర్థులే తీసుకోవాలని సూచించింది. గ్రామ, మండల, నియోజకవర్గస్థాయి నేతలందరినీ కలుపుకుంటూ ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నాయకత్వం సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో టికెట్ ఖరారైన వారంతా క్షేత్రస్థాయికి వెళ్లి కేడర్‌ను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఇందుకోసం రోజు రూ.లక్షలలో ఖర్చు పెడుతున్నారు. నియోజకవర్గాలలో రోజువారీ షెడ్యూల్ వేసుకొని పార్టీ అనుబంధ సంఘాల నేతలు, సభ్యులతోపాటు కుల సంఘాలు, యువజన సంఘాలు, కాలనీ అసోసియేషన్స్‌తో సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. దీంతో కొందరు నేతలకు భారీగానే వ్యయమవుతుంది. నగర శివార్లలోని అభ్యర్థులకు రోజుకు సగటున రూ.5 లక్షల వరకు ఖర్చు అవుతుంది. ఇవేకాక కుల సంఘాలకు భూములు కేటాయించి భవనాలు నిర్మించే కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నారు. బిజెపి, కాంగ్రెస్‌ను ఎదుర్కొనేందుకు ఆలయాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారు. ప్రభుత్వ నిధులకే కాకుండా వారు కూడా సొంతంగా నిధులు సమకూరుస్తున్నారు. అలాగే కాలనీ అసోసియేషన్స్ కోర్కెలు తీర్చేందుకు భారీగానే ఖర్చు చేస్తున్నారు. ఈ పరిస్థితి దాదాపు బిఆర్ఎస్ అభ్యర్థులందరు ఎదుర్కొంటున్నారు.

**వరుస పండుగలతో మరింత భారం..**

పండుగల సీజన్ మొదలు కావడంతో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు ఖర్చులు మరింత పెరుగుతున్నాయి. వరుసగా వచ్చే వినాయక చవితి, దసరా, దీపావళి పండుగ ఖర్చులపై లోలోన ఆందోళన చెందుతున్నారు. వినాయకచవితి పండుగకు గ్రామాలు, పట్టణప్రాంతాలలో ఇప్పటికే చందాలు మొదలయ్యాయి. బిఆర్ఎస్ అభ్యర్థులంతా సిట్టింగ్ ఎమ్మెల్యేలు కావడంతో చందాల తీవ్రత వీరికి ఎక్కువగా ఉంది. కాలనీలు, గ్రామాలలో గణేష్ విగ్రహ కార్యక్రమాల ఏర్పాటు కోసం రూ.వేలల్లో చందాలు అడుగుతున్నారు. దీని తర్వాత ఎన్నికల కంటే ముందుగా దసరా, దీపావళి పండుగలు కూడారానుండటంతో ఖర్చులు మరింత పెరగనున్నాయి.

**అసమ్మతి నేతల బుజ్జగింపులు..**

ఉమ్మడి జిల్లాలతో దాదాపు సిట్టింగ్‌లందరికీ మళ్లీ టికెట్లు ఇవ్వడంతో పార్టీ నాయకత్వంపై ద్వితీయశ్రేణి నేతలు అసంతృప్తిగా ఉన్నారు. ఇందులో టికెట్ ఆశించి భంగపడిన నేతలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అయితే ఇందులో ఎక్కువ మంది నేతలు తమ అసంతృప్తిని బయటకు వ్యక్తం చేయకుండా ఏదో సాకుతో పార్టీ కార్యక్రమాలకు డుమ్మా కొడుతున్నారు. వీరినందరినీ దారికి తెచ్చుకోవడం అభ్యర్థులకు సవాల్‌గా మారింది. టికెట్ ఆశించి భంగపడిన సీనియర్ నేతలను కలిసి వారిని బుజ్జగించే బాధ్యతను పార్టీ అధిష్టానం అభ్యర్థులపైనే పెట్టింది. ఒకవేళ దారికి రాకుంటే తాము చూసుకుంటా మని చెపుతుంది. నియోజకవర్గంలో అసమ్మతి నేతల జాబితాలను కూడా పంపాలని పార్టీ నాయకత్వం ఆదేశించింది. పార్టీ నేతల నుంచే కాకుండా నిఘా వర్గాల ద్వారా కూడా బిఆర్ఎస్ అధినాయకత్వం అసమ్మతి నేతల వివరాలు సేకరించి అభ్యర్థులకు పంపి వారిని దారిలోకి తెచ్చుకోవాలని ఆదేశించింది. ఇలా పార్టీ ఆదేశాల ప్రకారం ఎప్పటికపుడు అసమ్మతి వివరాలు తెలుసుకొని వారిని దారిలోకి తెచ్చుకునేందుకు అభ్యర్థులు చేతినుండి భారీగానే ఖర్చు పెట్టుకోవలసి వస్తుంది.



# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

### (మొదటి పేజీ తరువాయి..)

స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ పార్టీలో పదవులు రాలేదని నిరాశతో ఉండేవారు ఒక్కసారి 106సంవత్సరాలు నిండిన దర్యానాయక్ పోరాట స్ఫూర్తి చూసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆనాటి కమ్యునిస్టులు పార్టీ సిద్ధాంతాలకు అంకిత భావంతో పనిచేశారు. కాబట్టి నేటికి పార్టీ ఈవిధంగా కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎండి.అబ్బాస్, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, రాయపర్తిరాజు, ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు బూక్య చందునాయక్, జోగు ప్రకాష్, చుంచు విజేందర్, పొదల నాగరాజు, మండల నాయకులు పయ్యావుల భిక్షపతి, బస్వ రామచంద్రు,వెంకన్న, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

# దేశ్‌ముఖ్‌కు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత ఐలమ్మ

**పాలకుర్తి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :**

నిజాం పాలనకు విస్నూర్ దేశ్‌ముఖ్‌కు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాక మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని, ఐలమ్మ జయంతి, వర్ధంతిలను ప్రభుత్వ పరంగా నిర్వహిస్తున్నందుకు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ వీర వనిత, ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని, ఆనాడు నిరంకుశ నిజాం రజాకార్లను, దేశ్‌ముఖ్‌లను ఎదుర్కొన్నదని, నిజాం పాలన, విస్నూర్ దేశ్‌ముఖ్‌కు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ కులవృత్తి జీవన ఆధారంగా బతికిందని, మల్లంపల్లి కొండలరావుకు చెందిన పాలకుర్తిలోని భూమిని కౌలుకు తీసుకుందని, నాలుగు ఎకరాలు పండించిందని ఆసమయంలో స్థానిక పట్వారీ పొలంలో పనికి రాని ఐలమ్మపై కమ్యునిస్టులలో చేరిందని, ఆయన దేశ్‌ముఖ్‌కి ఫిర్యాదు చేశాడని, ఐలమ్మ సాగు చేసిన పొలాన్ని తన పేరున రాయించుకుని ఆ పొలం తనదేనని, ఆ పంట కూడా తనదేనని తన మనుషులను పంపించడంతో సంఘం సహాయంతో వాళ్లని తిప్పి పంపిన ఐలమ్మ కోర్టులో కేసువేసి ఆనాడు పేరుమోసిన లాయర్ కొండా లక్ష్మణ్ బాపూజీ సహకారంతో గెలిచిందని గుర్తుచేశారు. నాడు సంఘంగా పిలిచే కమ్యునిస్టులతో చేయికలిపి తన పొలాన్ని దేశ్‌ముఖ్ గుండాల ఉంచి కాపాడుకుందని వారు చేసిన ఆనాటి ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది అయ్యిందని, ఆ తరువాత మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి అయ్యిందని, చాకలి ఐలమ్మ ధైర్యం, తెగువ చూపుతూ ఆనాటి దేశ్‌ముఖ్‌లు, రజాకార్ల గుండెల్లో భయం పుట్టించిందని చెప్పారు. ఒకవైపు సాయుధ పోరాటం చేస్తూనే మరోవైపు అమ్మలాగా ఉద్యమకారులకు అన్నంపెట్టి ఆదరించిన మహనీయురాలు ఐలమ్మ తన 90వ ఏటా 1985, సెప్టెంబరు 10న పాలకుర్తిలో మరణించారన్నారు. ఐలమ్మ స్ఫూర్తితోనే సీఎం కేసీఆర్ తెలంగాణ సాధించారని ఆయన చెప్పారు. అదే స్ఫూర్తిని సీఎం కేసీఆర్ కొనసాగిస్తున్నారని, పరిపాలనలో ఉద్యమ స్ఫూర్తిని పాటిస్తున్నారని, అందుకే తెలంగాణ అన్నిరంగాల్లో అగ్రగామిగా మారిందని చెప్పారు. ఐలమ్మ జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహిస్తుండడంపట్ల సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలియచేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఐలమ్మ వారసులు పాల్గొన్నారు.

# ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులు అందుకున్న సర్పంచులు



**రాయపర్తి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని రాయపర్తి గ్రామ పంచాయతీ,మండలంలోని రాగాన్నగూడెం గ్రామ పంచాయతీలు స్వచ్ఛ సర్వేక్షన్‌లో 2023లో భాగంగా 100 శాతం ఓడిఎఫ్‌లో జిల్లా స్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీలుగా సెలెక్ట్ అయ్యాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎంపీ పసునూరి దయాకర్, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య చేతుల మీదుగా సర్పంచులు గారే నర్సయ్య, రెంటాల గోవర్ధన్ రెడ్డిలు ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులను అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎంపీడీవో జి కిషన్ నాయక్, ఎంపిఓ తుల రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శులు రాకేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటం

### (మొదటి పేజీ తరువాయి..)

కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులగుజ్జు వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క వివిధ పార్టీలకు చెందిన పలువురిని కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిత్యం ప్రజా కష్టాల్లో ప్రజలకు అండగా నిలబడి, కరోన కాలంలో, వరదల వల్ల నష్టపోయిన బాధితులకు సహాయం అందిస్తూ, ములుగు ప్రాంత సమస్యలపై పోరాడుతూనే ఉన్నానని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి విచ్చేసిన వారికి అందరికీ నా తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. సిపిఎం, బీఆర్ఎస్ పార్టీల నుండి గాజుల సతీష్, గాజుల సందీప్, గాజుల రవీందర్, గంపల రాజు, ఇట్టమల్ల ప్రశాంత్, గాజుల రాకేష్, గాజుల కర్నాకర్, నాగెల్లి సుజాత, ఇట్టమళ్ల సంజీవ తదితర కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీ పోరాటాలో భాగం అయినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, మండల ఇంచార్జి కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, పస్ర గ్రామ కమిటీ అధ్యక్షులు, ఉపసర్పంచ్ బద్దం లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్తః**

రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, ఇందుకు నిదర్శనమే రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్నా పథకాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని జంగేడు నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన భవనాన్ని డీసీసీబీ చైర్మన్ మార్నేని రవిందర్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుటుందని విశ్వసించిన వ్యక్తి సీఎం కేసీఆర్ అన్నారు. గతంలో ఎరువులు, విత్తనాల కోసం పైరవీలే చేసే పరిస్థితి ఉండేదన్నారు. నేడు నాణ్యమైన విత్తనాలు అందిస్తూ రైతాంగానికి కావాల్సిన అన్ని రకాల ఎరువులు సరిపడా సర్కారు



సమకూరుస్తుందన్నారు. ప్రతీ 5వేల ఎకరాలకు ఒక రైతు వేధిక ఏర్పాటు చేసిన ఘటన ప్రభుత్వానిదని కొనియాడారు. సీఎం కేసీఆర్ రైతులు వ్యవసాయాన్నిఒక పండగలా జరుపుకోవాలని ఏడాదిలో రెండు పంటలకు రైతుబంధు ఇస్తున్నారని గుర్తు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలోన్ల కనీసం విద్యుత్ కూడా సరిగ్గా ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వ ప్రజాత్రినిధులు ఆప్‌కీ బార్ కిసాన్ సర్కార్ అని మాటలు చెప్పడమే తప్పా చేసేదేమీ లేదని మండిపడ్డారు.ఇటీవలే సీఎం కేసీఆర్ రైతు రుణమాఫీని ప్రకటించారన్నారు. రైతాంగం నుంచి మొదలు కొని అన్ని సబ్బండ వర్గాలకు ఏదో ఒక ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందుతున్నాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మంచి చేసే పార్టీలను ఆదరించాలని, రాబోయే రోజుల్లో రైతులు కేసీఆర్‌కు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌యాదవ్ అధ్యక్షతన జరుగగా మునిసిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి, జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభ, వైస్ చైర్మన్ హరిబాబు, ఎంపీపీ మందల లావణ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనరసింహారావు, కౌన్సిలర్లు దార పూలమ్మ, ఆకుదారి మమత, మేకల రజిత, ముంజాల రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# గల్లంతయిన భవాని మృతదేహం లభ్యం

**-పంగిడిపల్లిలో విషాదం**

**టేకుమట్ల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామ శివారు చలివాగులో గల్లంతయిన భవాని మృతదేహాన్ని ఎట్టకేలకు ఆదివారం కనుగోన్నారు. డిజాస్టర్ రెస్పాన్స్ టీం ఉదయం నుండి శ్రమించి మృతదేహాన్ని కనుగోన్నారు. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి పంగిడిపల్లి గ్రామానికి చెందిన పురాణం భవాని (39) అతని కుమారుడు సంతోష్‌లు కలిసి ఆశిరెడ్డిపల్లి గ్రామ శివారు చలివాగులోకి చేపలు పట్టడానికి వెళ్లినట్లు తెలిపారు. ప్రమాదవశాత్తు సంతోష్ కాలుజారి వాగులో పడినట్లు తెలిపారు. కుమారున్ని రక్షించేందుకు అతడి తండ్రి భవాని వాగులోకి దూకినట్లు చెప్పారు. వాగు ఉధృతికి ఇద్దరు కొంతమేర దూరం కొట్టుకుపోయారని చెప్పారు. గమనించిన మత్స్యకారులు సంతోష్‌ను సురక్షితంగా బయటికి తీసినట్లు పేరో ్కన్నారు. అయితే భవాని వాగు ఉధృతికి కొట్టుకుపోయాడని కుటుంబ సభ్యులు అందించిన సమాచారం మేరకు శనివారం పోద్దుపోయే వరకు భవాని కాలించిట్లు చెప్పారు. అయినా అతని ఆచూకీ లభించలేదని తెలిపారు. జిల్లా ఎస్పీ కరుణాకర్ ఆదేశాల మేరకు డిజాస్టర్ రెస్పాన్స్ టీం తీవ్రంగా గాలించినట్లు తెలిపారు. పిట్టకేలకు సాయంత్రం భవాని మృతదేహాన్ని కనుక్కున్నారు. గాలింపు చర్యల్లో ఎస్ఐ సుధాకర్ హెడ్‌కానిస్టేబుల్



చంద్రశేఖర్ సంపత్ కుమార్ డిజాస్టర్ రెస్పాండ్ టీం తిరుపతి సంజీవ్ రాజ్‌కుమార్ అనిల్ చంటి వెంకటేష్ సాగర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. మృతుడి భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు శవ పంచనామా చేసి పోస్టుమార్టం తరలించినట్లు ఎస్సై చెప్పారు.

# కేసీఆర్ పాలనలో బంగారు వెలుగులు

**-పేదలకు పెద్దపీట వేయడమే ప్రభుత్వ లక్ష్యం -పస్ర నుండి మేడారం వరకు కాకులమారి లక్ష్మణ్‌రావుకు బ్రహ్మారథం -సమ్మక్క సారలమ్మదేవతలను మొక్కులు సమర్పణ -లక్ష్మణ్‌బాబుకు ఘనస్వాగతం పలికిన పూజారులు, ఎండోమెంట్ అధికారులు -వెంగళాపురం వద్ద జిల్లా అధ్యక్షుడికి పార్టీ తాడ్వాయి మండల సుస్వాగతం**

**మేడారం, ప్రభాతవార్త :**

కేసీఆర్ పాలనలో పేదోళ్ల ఇండ్లలో బంగారు వెలుగులు నిండుతాయని ప్రజలను ఎన్నడూ మరిచిపోని నాయకుడని కాకులమారి లక్ష్మణ్‌బాబు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడిగా కొత్తగా ఎన్నికైన అనంతరం మేడారానికి వచ్చారు. జాతర వస్తున్న తరుణంలో పస్ర నుండి మేడారానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సీనియర్‌లు మహిళలు పెద్ద ఎత్తున పూలదండలు, పార్టీ జెండాలతో ఘనస్వాగతం పలికారు. భారీగా రోడ్డుపైకి వచ్చిన ఉద్యోగులు, మహిళలు, నాయకులు, వ్యాపారస్తులు పస్రలో ఘనస్వాగతం పలికారు. వెంగళాపురంలో తాడ్వాయి మండల కమిటీ అధ్యక్షులు దండుగల మల్లయ్య, ఎంపీపీ గొంది వాణిశ్రీ ఆధ్వర్యంలో సీనియర్‌లు పూలమాలతో సత్కరించారు. అక్కడి నుండి మేడారానికి అడుగుఅడుగునా ప్రజలు బ్రహ్మారథం పట్టారు. పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు, ఈవో రాజేందర్, పోలీసు అధికారులు డోలు వాయిద్యాలతో స్వాగతం పలికారు. సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకుని మొక్కులు సమర్పించారు.

**-పేదలకు పెద్దపీట వేసింది కేసీఆర్‌నే ..**

పేద ప్రజలకు అభివృద్ధిలో పెద్ద పీట వేసిందని కేసిఆర్‌నే అని ప్రజలకు కేసీఆర్ పాలన మళ్ళీ వచ్చే విధంగా జీవించాలని లక్ష్మంబాబు



అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఒకప్పుడు ఎన్‌టీఆర్ ఏ విధంగా పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల మన్ననలు పొందారని అన్నారు. అదేవిదంగా కేసిఆర్ కూడా తన పాలనలో ప్రజలను ఏ మాత్రం విస్మరించకుండా రెండు కళ్ళవలే చూస్తున్నారని అన్నారు. పల్లెలు బాగుంటేనే రాష్ట్రాలు బాగుంటాయి. ప్రజలు కోరిన విదంగా పరిపాలన అందిస్తున్నారని అన్నారు. ప్రజలు భారీ ఎత్తున తరలి రావడాన్ని చూసిన తాను కళ్ళు చెమ్మగిల్లాయని అన్నారు. రోడ్డు పొడువునా జనం, జాతరను తలపించే విధంగా రావడం ఎంతో సంతోషకరమన్నారు.

**-పార్టీని అగ్రస్థానంలో నడిపిస్తా**

అందరి సహకారంతో పార్టీని అగ్రస్థానంలో నడిపిస్తానని, కొత్తగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు కాకులమారి లక్ష్మణ్‌బాబు అన్నారు. మేడారంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనపై అధిష్టానం పెట్టిన బాధ్యతను అందరి సహకారంతో పనిచేస్తానని



అన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి కార్యకర్త, నాయకులు మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులను సహకారం తీసుకుని పార్టీకి అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దండుగల మల్లయ్య మాజీ అద్యక్షుడు బండారు చంద్రయ్య, దిద్ది మోహన్‌రావు, ముంద్రాతి రాజేశ్వరి, ఆత్మచైర్మన్ దుర్గం రమణయ్య, సీనియర్ నాయకులు కాయితి లింగాచారి, ఆలేటి ఇంద్రారెడ్డి, సల్లూరి లక్ష్మణ్, ఏటూరునాగారం, గోవిందరావుపేట, ములుగు,పస్ర ఏరియాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు ఆలేటి మైపాల్‌రెడ్డి, ఆలేటి జైపాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు డేగల సలేందర్, మేడారం సీనియర్ నాయకులు సిద్దబోయిన వసంతరావు, మాజీ అధ్యక్షులు పెనుగంటి బాబురెడ్డి, మేడారం, గంగారం, కాటాపురం, దామరవాయి, కాల్వపెల్లి, ఊరట్టం, బంధాల గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**నల్లబెల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన నీల వెంకటేశ్వర్లు గుప్తను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముందుగా ఎన్నికల నిర్వహణ ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పురం బద్రీనాథ్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గందె శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. ఎన్నికల అబ్జర్వర్లుగా జిల్లా కమిటీ సభ్యులైన ఆర్యవైశ్య లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు నీల శ్రీధర్ రావు, గంగిశెట్టి జీవన్ రావు ఎన్నికలు నిర్వహించారు. మండల అధ్యక్షునిగా నీలా వెంకటేశ్వర్లు గుప్తా, ప్రధాన కార్యదర్శిగా గంగిశెట్టి నాగభూషణ్, కోశాధికారిగా మురికి మనోహర్‌ను, ఉపాధ్యక్షునిగా దేవా సుధీర్ బాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అది ే విధంగా అనుబంధ సంఘాలైన నల్లబెల్లి పట్టణ సంఘం అధ్యక్షునిగా మురికి రవీందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా వెలగందుల పూర్ణచందర్, కోశాధికారిగా శివరాత్రి శ్రీనివాస్‌లను వీరితో పాటు ఆర్యవైశ్య వాసవి యువజన సంఘం మండల అధ్యక్షునిగా రామిని సంతోష్, ప్రధాన కార్యదర్శిగా దేవా నాగరాజు, కోశాధికారిగా మురికి అక్షితులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా, నీల శ్రీనివాస్, పురం సతీష్, బచ్చు కిరణ్





కుమార్, పుల్లూరు శివప్రసాద్, నూక గోవర్ధన్, మల్యాల శివకుమార్, సందీప్, రామిని వెంకటేష్, శ్రీకాంత్, నాగరాజు, బచ్చు రాజయ్య, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షునితో పాటు మాజీ కమిటీ అధ్యక్షులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## నేరాలు-దారుణాలు

# బీసీల సింహ గర్జన సభకు నర్సంపేట నుండి భారీగా తరలివెళ్లిన బీసీలు

**-రాష్ట్ర నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

**నర్సంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



హైదరాబాద్‌లో జరిగే బీసీల సంహ గర్జన భారీ బహిరంగ సభకు నర్సంపేట నియోజకవర్గం నుండి బయలుదేరుతున్న వాహనాలను బీసీ సంఘం రాష్ట్ర నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ సంఘం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీల పట్ల అన్ని రాజకీయ పార్టీలు జనాభా వ్యతిరేక విధానాన్ని అవలంభిస్తున్న వ్యతిరేక విధానాన్ని ఖండిస్తూ ఆదివారం హైదరాబాదులోని ఎల్బీనగర్ సరూర్నగర్ స్టేడియం గ్రౌండ్లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పట్టుమని 10 శాతం కూడా లేని అగ్రవర్ణాలకు 50 శాతం సీట్లు కేటాయించి 56 శాతానికి పైగా ఉన్న బీసీలకు మాత్రం కేవలం 20 శాతం సీట్లు కేటాయించి బీసీలకు టిఆర్ఎస్ పార్టీ తీరని అన్యాయం చేసిందని ఆ పార్టీని తెలంగాణ రాష్ట్రంలో బీసీలు వచ్చే ఎన్నికల్లో బొంద పెట్టక తప్పదని డ్యాగల శ్రీనివాస్ హెచ్చరించారు. అదేవిధానాన్ని కాంగ్రెస్, బిజెపి పార్టీలు కూడా వ్యవహరిస్తే రాబోయే ఎన్నికల్లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జనరల్ స్థానాలలో బీసీ నాయకులను నిలబెట్టి ప్రధాన రాజకీయ పార్టీలను మట్టికరిపిస్తామని అన్నారు. హైదరాబాదులో జరిగే బీసీ గర్జన సభకు నర్సంపేట నియోజకవర్గం నుండి బీసీలు భారీ ఎత్తున వాహనాల్లో బయలుదేరినట్లు తెలిపారు. తరలివెళ్లిన వారిలో రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల హరి ప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు నీలా సుధాకర్ ముదిరాజ్, శీరంశెట్టి రాజేందర్, మర్రి క్రాంతి కుమార్, గూబ రాజకుమార్, కదురి సాంబయ్య, కక్కెర్ల నాగయ్య, రమేష్, మంద రాజన్న, మల్లయ్య, శ్రీనివాస్, జనార్ధన్, ఆనందం, సురేష్‌లతో పాటు బీసీ సంఘ నాయకులు తరలి వెళ్లారు.

# స్వచ్ఛ్ సర్వేక్షణ్ గ్రామీణ్ అవార్డు అందుకున్న లక్నేపల్లి సర్పంచ్

**నర్సంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ -2023 అవార్డ్స్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా లక్నెపల్లి సర్పంచ్ గొడిశాల రాంబాబు గౌడ్ మరియు పంచాయతీ కార్యదర్శి ఎన్.అనిత అవార్డును తీసుకున్నారు.

# చెరువులో పడి వ్యక్తి మృతి

**నల్లబెల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

అనుమానాస్పద స్థితిలో చెరువులో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని రేలకుంట గ్రామంలో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. మృతుడు తండ్రి పోలీసుల కథనం ప్రకారం మండలంలోని రేలకుంట గ్రామానికి చెందిన మూడు స్వామికి ఇదే గ్రామానికి చెందిన జ్యోతితో 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఈ నేపథ్యంలో భార్య జ్యోతి అనారోగ్యంతో ఉండడంతో రెండు రోజుల క్రితం తన తల్లి గారి ఇంటికి వెళ్లింది. ఇదే రోజు మృతుడు స్వామి ఇంటి వద్ద కనిపించకపోవడంతో తండ్రి సాంబయ్య బంధువుల ఇండ్లలో వెతికాడు. ఆదివారం ఉదయం గ్రామ సమీపంలో ఉన్న పుల్లమ్మ కుంటలో స్వామి చనిపోయి తేలియాడుతూ ఇదే గ్రామానికి చెందిన మూడు శ్రీనుకు కనిపించడంతో కుటుంబ సభ్యులకు ఈ సమాచారాన్ని తెలియజేశారు. విషయం తెలుసుకుని సంఘటనా స్థలానికి చేరుకోవడంతో మృతుడు స్వామి తీవ్ర గాయాలతో చెరువులో పడి మృతి చెందాడని తన కుమారున్ని ఎవరో కొట్టి చంపేసి కుంటలో వేశారని మృతుని తండ్రి సాంబయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై ఈయన నగేష్ పేర్కొన్నారు.



# బిఆర్ఎస్‌లో పలువురి చేరిక..

**-కండువా కప్పి స్వాగతించిన పుట్ట మధు**



**కాటారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీలో ఆదివారం పలువురి చేరారు. కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధు నివాసం మంథనిలో బిఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి బిఆర్ఎస్ పార్టీ కండువాలను పుట్ట మధు, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్ కప్పి పార్టీలోకి స్వాగతించారు. పార్టీలో చేరిన వారు అశోక్, శ్రీకాంత్, చందు, రాజు, శేఖర్, రవి, మహేష్ చారి, అబ్బినవేని ఐలయ్యతో పాటు దాదాపు 30మంది బిఆర్ఎస్‌లో చేరినట్లు ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధికి మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్, జయశంకర్ భూపాలపల్లి జడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌లు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వారితో పాటు బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, బిఆర్ ఎస్ యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, చెన్నూరి అశోక్‌తో పాటు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుఖ సంతోషాలతో తులతూగాలి..

**-మహాముత్తారం గ్రామ ప్రజల వనభోజనాలు**



**మహాముత్తారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

ప్రజలంతా సుఖ సంతోషాలతో తులతూగాలని కోరుతూ శ్రావణ మాసంను పురస్కరించుకొని మహాముత్తారం గ్రామ ప్రజలు తమ కుటుంబ సమేతంగా ఆదివారం గ్రామ శివారులోని అడవికి వెళ్లి వన భోజనాలను నిర్వహించారు. వనదేవతలకు టెంకాయలు, పసుపు కుంకుమలతో పాటు ఇతరత్రా కార్యక్రమాలను నిర్వహించుకొని గ్రామ ప్రజలంతా ఓచోట చేరి భోజనాలను వండుకొని తని ఉల్లాసంగా గడిపారు. ప్రతి ఏటా శ్రావణ మాసంలో అంతా కలిసి ఇలా వెళ్లడం జరుగుతుందని పలువురు తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండి, పిల్లజెల్లా అందరూ ఆయూరారోగ్యాలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**మహాముత్తారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామ పంచాయతీలో ఆదివారం వీర వనిత చాకల ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలను ఆదివారం సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ దయ్యాల మీనా-బాపు, చాకలి ఐలమ్మ వర్ధంతి కో-కన్వీనర్ కొండెంగల రాజమల్లు, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు పేరాల జగపతి రావు, సింగిల్ విండో డైరెక్టర్ కంపే రాజయ్య, కొరల్ల సమ్మయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు వేముల బాలకృష్ణ, యూత్ అధ్యక్షుడు బూతం మధూకర్, మిన్నాపురం శంకర్, చిర్ర సురేష్, బొడ్డు పోచయ్య, మండపు లక్ష్మమల్లు, గట్టు జలమూర్తి, రమేష్, కూర రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## రహదారులకు మరమ్మత్తులు



**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలకేంద్రానికి వచ్చే ప్రధాన రహదారులు దెబ్బతినగా వాహనాలు వెళ్లడానికి ఇబ్బందులు తలెత్తుతుండడంతో ఆదివారం ఎస్ఐ జాడీ శ్రీధర్ రోడుడన దెబ్బతిన్న ప్రదేశాల్లో మొరం పోయించారు. దీంతో ఈరహదారిపై వెళ్లే వాహనదారులు హర్షం వ్యక్తం చేసి పోలీసులను అభినందించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నాగులమ్మ ఆలయంలో ఘనంగా సామ కొత్తల పండుగ

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**



మంగపేట మండలంలోని వాగొడ్డుగూడెం గ్రావ ంపంచాయతీ పరిధిలో గల లక్ష్మీ నరసాపురం గ్రామంలో వెలసిన శ్రీ నాగులమ్మ అమ్మవారికి ఆదివాసీ పూజారులు సామ కొత్తల పండుగను ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏటా పుబ్బాకార్తెలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ నాగులమ్మ అమ్మవారికి ఆదివాసీ పూజారులు, వడ్డేలు గోదావరి జలాలతో అమ్మవారికి సంబంధించిన గజ్జెలను, మువ్వలను, జెండాలను, అడారాలను శుద్ధిచేసి పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. అనంతరం కొత్తగా పండిన లేదా పొట్ట దశలో ఉన్న చిరుధాన్యాలకు సబంధించిన కొర్రలు, సామలు, జొన్నలు, కంకవడ్లు బెల్లం కలిపి పాయసం తయారు చేసి ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి ఇంటి నుండి డోలి వాయిద్యాలు నడుమ తీసుకువచ్చి శ్రీ నాగులమ్మ అమ్మవారికి సమర్పిస్తారు. అదేవిధంగా పొట్ట దశలో ఉన్న చిరుధాన్యాలకు సంబంధింఇన మండలతో అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఉన్న నాగులమ్మ అమ్మవారికి, సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గడికమారాజు, ఎర్రమ్మ, మారెమ్మలకు ప్రత్యేక పూజలు చేసి గద్దెల మీద ఉన్న స్తంభాలకు యెన్ను కడతారు. ఈ కార్యక్రమంలో ప్రధాన పూజారి బాడిశ నాగ రమేష్, పూజారులు సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, మడకం రమేష్, వడ్డెలు మడకం రాజేశ్వరరావు, మడకం లక్ష్మయ్య, ఈసం సమ్మక్క, కట్టం సమ్మక్క, కట్టం నాగరాజు, కారం రాజేష్, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కుల పెద్దలు విష్ణుమూర్తి, బొగ్గుల కృష్ణమూర్తి, బాడిశ శ్రవణ్, కొర్స సమ్మక్క, మహిళలు పెద్ద సంఖ్యలో ఆదివాసీలు భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు జరిపారు.

# కాటారం వార్త

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి



**చిట్యాల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని రజక సంక్షేమ సంఘం నాయకులు ముసాపురి కుమార స్వామి, ఉప్పుల కిరణ్, కుమార్‌లు అన్నారు. మండలకేంద్రంలో వీర వనతి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..తాడిత పీడిత, భూమి కోసం, భుక్తి కోసం, విశ్రమించని పోరాటాలు చేసిన వీరవనితగా అభివర్ణించారు. ఆమె ఆశయాలను కొనసాగించడానికి రజకులంతా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు కొత్త శ్రీనివాస్, ముసాపురి రమేష్, ముసాపురి కిషన్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల సౌజన్యంతో రోడ్డుకు మరమ్మతులు



**చిట్యాల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

మండలంలోని జడల్‌పేట భీష్మనగర్ గ్రామాల మధ్య ఉన్న రోడ్డుకు పోలీసులు మరమ్మతులు చేపట్టి ప్రశంసలు అందుకున్నారు. మధ్య ఉన్న రోడ్డు వర్షం తాకిడికి కొట్టుకుపోయి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ ఆదేశాల మేరకు సిఐ సౌజన్యంతో ఎస్సైలు రమేష్, శాఖాన్‌ల ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మొరం పోసి చదును చేశారు. పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డుకు మరమ్మతులు చేపట్టడం పట్ల గ్రామాల ప్రజలు, ప్రయాణీకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అణగారిన వర్గాల రాజ్యం కోసం

**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

అణగారిన వర్గాల రాజ్యాన్ని నిర్మించేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సంఘటితం కావాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. తెలంగాణలో 7శాతం లేని అగ్రకులాలకు 7రాజకీయ పార్టీలుంటే 93శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు నాయకత్వం వద్దా..? అని ఆయన ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను ఓట్లు వేసే యంత్రాలుగా వాడుకుంటూ..అవమాన పరుస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజేపీలకు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు అనే వజ్రాయుధం ద్వారా తగిన గుణపాఠం చెప్లాపని బహుజన సమాజానికి విజ్ఞప్తి చేశారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అవార్డు అందుకున్న సర్పంచ్ మరియు కార్యదర్శి

**పర్వతగిరి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

స్వచ్ఛ సర్వెక్షన్ గ్రామీణ 2023 జిల్లా స్థాయి అవార్డ్సను ఏనుగల్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు కార్యదర్శి అందుకున్నారు. అందులో మేజర్ గ్రామ పంచాయతీ ఏనుగల్ మొదటి స్థాయిలో నిలిచింది. ఇట్టి అవార్డ్ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. ఉత్తమ గ్రామపంచాయతీలుగా జిల్లాస్థాయి అవార్డులు చింత నెక్కొండ, ఏనుగల్ గ్రామాలు పొందాయి.



# బడే నాగజ్యోతిని గెలిపించాలి



**కార్యకర్తల అభివృద్ధి కోసం సేవకుడినవుతా**

**ములుగు జిల్లాను అభివృద్ధి చేసిన సిఎం కేసిఆర్**

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు**

**ములుగు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**

ఎనో ్న ఉద్యమాలు, ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సిఎం కేసిఆర్ బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుతున్నారని బిఆర్ఎస్ ములుగు జిల్లా నూతన అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా నియామకమై మొదటి సారి ములుగుకు వచ్చిన సందర్భంగా గట్టమ్మ తల్లిని దర్శించుకొని, గట్టమ్మ దేవాలయం వద్ద ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య పాల్గొన్న విలేకరుల సమావేశంలో లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ ములుగు జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని, పార్టీ అభివృద్ధి కోసం తాను అహర్నిశలు పాటుపడుతానని, ప్రతి కార్యకర్తకు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో ప్రతి ఒక్కరు తనకు సమానమేనని, ప్రతి ఒక్కరు సమన్వయంతో మెలిగి, నాగజ్యోతిని గెలిపించుకొని ములుగు గడ్డమీద గులాబీ జెండా ఎగురవేయాలని లక్ష్మణ్ బాబు పిలుపునిచ్చారు. ములుగు ప్రజల ఆకాంక్ష మేరకు కేసిఆర్ ములుగును జిల్లాగా ప్రకటించారని, కోట్లాది రూపాయలు కేటాయించి ములుగు ప్రాంతాన్ని అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిలో మంత్రులు దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ చైర్మన్ కీ.శే కుసుమ జగదీశ్వర్‌ల కృషితో పాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధుల పాత్ర ఉందని తెలిపారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు ఆధ్వర య్యంలో బడే నాగజ్యోతిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకులు, కార్యకర్తలు ఉన్నారని, నిసా ్వర్థమైన ఉద్యమ నేపథ్యం కలిగిన కుటుంబం నుండి వచ్చిన రియల్ ఎమ్మెల్యేను రేపటి రోజుల్లో మనం చూడబోతున్నామని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జడ్పీటీసీలు తుమ్మల హరిబాబు, గై రుద్రమ దేవి అశోక్, ఎంపీపీలు గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, సూడి శ్రీనివాస్ రెడ్డి, విజయ నాగరాజు, మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, లింగాల రమణారెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్క రమేష్, డిసీసీబి డైరెక్టర్లు మాడ్గుల రమేష్, ఎర్రబెల్లి గోపాల్ రావు, మాజీ ఎంపీపీ మసరగాని వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# గృహలక్ష్మి ఇంటికి ముగ్గు పోయించిన సర్పంచ్



**పర్వతగిరి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

పర్వతగిరి మండల కేంద్రంలోని జలగం శేఖర్ సుజాతకు మన ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు వర్ధన్నపేట శాసన సభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అరూరి రమేష్ గృహలక్ష్మి పథకం క్రింద ఆదివారం సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు ముగ్గు పోయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాదుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రంగు కుమార్, చింతకుంట్ల కిష్టయ్య, పిసరీ వెంకటస్వామి ఉన్నారు.

# ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎంపీపీ



**రాయపర్తి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

పాలకుర్తి మండలంలోని వల్మిడి గ్రామంలో నూతనంగా నిర్మించిన వల్మిడి శ్రీ సీత రామచంద్ర స్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆదివారం మండల ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ గజవెల్లి అనంతప్రసాద్, దోకుడు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**రాయపర్తి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

మండలంలోని కొండూరు గ్రామంలో ఆదివారం సర్పంచ్ కర్ర సరితరవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పిఎసిఎస్ కొలనుపల్లి చైర్మన్ జక్కుల వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు దేశబోయిన ఉపేందర్, పుల్లి సోమయ్య, నేరెళ్ల రాములు, ఒరుగంటి ప్రశాంత్, బొల్లపెల్లి సోమయ్య, పట్నం ఉప్పలయ్య, నేరెల్లి దండయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే టికెట్ కోసం బోడ నవీన్ నాయక్ ధరఖాస్తు



**కొత్తగూడ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

బిజెపి నుండి ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కొరకు కొత్తగూడ మండలంలోని చింతగట్టు తండా కు చెందిన బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్ ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ధరఖాస్తు అందజేసారు. అనంతరం ఆయన కొత్తగూడ విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థి దశనుండి ఏబివీపిలో వివిధ బాధ్యతలు నిర్వహించి విద్యార్థుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశానని తెలంగాణ ఉద్యమంలో అనేకసార్లు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించి అనేక పోలీసు కేసుల పాలై ఉద్యమంలో కీలక పాత్ర పోషించానని అన్నారు. గత ఎన్నికల్లో బీజేపీ పార్టీ తరుపున కొత్తగూడ మండలం నుండి బిజెపి జెడ్పీటీసి అభ్యర్థిగా పోటీచేశానని అన్నారు. ఈ ఎన్నికల్లో బిజేపి నుండి ఒక గిరిజన లంబాడ సామాజిక వర్గానికి చెందిన తనకు బిజేపి పార్టీ రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకత్వం సహకారంతో ములుగు అసెంబ్లీ టికెట్ కేటాయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల ప్రధానకార్యదర్శి యాదగిరి మురళీ, తోటకూరి మధు, గంగారం మండల అధ్యక్షులు జనగం వెంకన్న, గంగారం మాజీ ఆధ్యక్షులు పూజారి రవి, ములుగు జిల్లా కార్యదర్శి శ్రీమంతుల రవీంద్రాచారి, కార్యాలయ కార్యదర్శి సల్లూరి మహేందర్, కిసాన్ మోర్చా ములుగు జిల్లా అధ్యక్షులు జినికూల కృష్ణాకర్ రావు. మండల ప్రధాన కార్యదర్శి శివరాంనాయక్, గిరిజన మోర్చా కొత్తగూడ మండల అధ్యక్షులు గుగులోతు రూప్లానాయక్, బిజేపి ఉపాధ్యాక్షులు సిరబోయిన యాకయ్య, సీనియర్ నాయకులు పెనుక రామన్నా, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు దండు ప్రవీణ్, గిరిజన మోర్చా హైదరాబాబద్ మహానగర్ నాయకులు భూక్య మంజునాథ్‌నాయక్, బిజేపి మోర్చా మండల కార్యదర్శి గుగులోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 17న కేసముద్రంలో పివైఎల్ మహాసభ

**కేసముద్రం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**




రాష్ట్రంలో నిరుదో ్యగ యువతకు సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్న డిమాండ్‌తో ఈనెల 17న కేసముద్రంలో నిర్వహించనున్న పివైఎల్ జిల్లా రెండవ మహాసభలకు యువత పెద్దెత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి పైండ్ల యాకయ్య కోరారు. ఈ సందర్భంగా మహాసభల కరపత్రాలను విడుదల చేసారు. రాష్ట్రంలో ఇంటికో ఉదో ్యగం ఇస్తామని ప్రకటించిన కెసిఆర్ దానిని అమలు చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. మెగా డిఎస్సీ నిర్వహిస్తామని ప్రకటించి చివరికి కొద్ది సంఖ్యలో ప్రకటించి చేతులు దులుపుకున ్న తీరు పాలకుల మాటల్లో నిజాయితిని తేటతెల్లం చేస్తున్నదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ కార్పోరేట్ పెట్టుబడిదారులకు ధారాదత్తం చేస్తున్నదన్నారు. పివైఎల్ జిల్లా మహాసభలకు టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సామ గోవర్ధన్, పివైఎల్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎ కాశీనాథ్, కెఎస్ ప్రదీప్, ప్రజాపంథా జిల్లా కార్యదర్శి చంద్రన్నలు హాజరుకానున్నారని తెలిపారు. కరపత్రాల విడుదల కార్యక్రమంలో పివైఎల్ ప్రతినిధులు కందాల రంగయ్య, కోట గంగరాజు, జంపాల రాంప్రసాద్, బాలు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మకు నివాళులు



**కేసముద్రం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆదివారం పలువురు ఆమెకు నివాళులర్పించారు. ఈమేరకు కేసముద్రం విలేజి మాజీ సర్పంచ్ సట్ల నర్సయ్య, నీలం దుర్గేష్‌ల ఆధ్వర్యంలో వీరనారి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు సట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**నర్సంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

విప్లవ పోరులో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు నర్సంపేటలో ఘనంగా జరిగాయి. ఆదివారం నర్సంపేట పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళుల ర్పించి, తెలంగాణ సమాజానికి వారు అందించిన సామాజిక స్ఫూర్తిని గౌరవ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్మరించుకున్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పని చేసి నేటి తరానికి, భవిష్యత్ తరాలకు నిత్య స్ఫూర్తి దాయకంగా నిలిచిన విప్లవ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మకి ఘన నివాళులు అర్పి ంచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు రజక సంఘం నాయకులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు, పట్టణ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

భూమి కోసం భుక్తి కోసం తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత ధైర్యశాలి సాయుధ రైతాంగ పోరాట ఉద్యమకారిణి చాకలి ఐలమ్మ అని టిపిసిసి సభ్యుడు పెండెం రామానంద్ అన్నారు. చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పెండెం రామానంద్ మాట్లాడుతూ దొర అహంకారానికి అరాచకాలను అడ్డుకొని విముక్తి కలిగించాలని సాయుధ పోరాటానికి నడుము కట్టి తుపాకీ చేతబట్టి నడిచిన వీరనారి సాయుధ పోరాట చరిత్రలో ఐలమ్మ ప్రస్థానం చిరస్మరణమని మహిళా హక్కుల కోసం ఉద్యమాలు కొనసాగించిన ఐలమ్మ జీవితమంతా చరిత్రలో నిలిచిపోతుందని తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె దిక్కర స్వరంమని కొంగు నడుముకు చుట్టి కొడవలి చేతబట్టి తెలంగాణ పౌరుషాన్ని తెగువను ఆస్తిత్వాన్ని ఆత్మ గౌరవం చాటిన చాకలి ఐలమ్మ బహుజన వర్గాల పెత్తందార్ల బెదిరింపులకు భయపడకుండా లాఠీలను తూటాలను లెక్కచేయకుండా దొరల అరాచకాలను శివంగి లెక్క శివాలు లెత్తి ఆడదంటే అబల కాదని శివంగి శక్తి అని నిరూపించిన వీరనారిమణి చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పట్టణ మాజీ కొల్లూరి శ్రీహరి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు సాంబయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, జూలపల్లి రాజేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి కొల్లూరి మధుకర్, ఓబీసీ పట్టణ ప్రధాన కార్యదర్శి నాడెం నగేష్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు చిప్ప నాగ, నాంపల్లి వెంకటేశ్వర్లు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ములకల మనీష్, 9వ వార్డు అధ్యక్షులు పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, 12వ వార్డు అధ్యక్షులు గుడికందుల సంతోష్, 14వ వార్డు అధ్యక్షులు డిష్ బాబా, 23వ వార్డు అధ్యక్షులు పెద్దపెల్లి శ్రీనివాస్, 9వ వార్డు సహాయ కార్యదర్శి చెన్నారం మహేందర్, వేల్పుల కృష్ణ, గోపు మహేందర్ రెడ్డి, 22వ వార్డు యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దేశి సాయి పటేల్, యూత్ నాయకులు మచ్చకంటి మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### నల్లబెల్లిలో..

నల్లబెల్లి మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో రామాలయం సమీపంలో చిట్యాల ఐలమ్మ 38వ వర్ధంతి కార్యక్రమాన్ని నల్లబెల్లి గ్రామ అధ్యక్షులు మరియు మండల ప్రధాన కార్యదర్శి రాపాల లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో జరిగినటువంటి వర్ధంతి కార్యక్రమానికి డివిజన్ ప్రధాన కార్యదర్శి వైనాల వీరస్వామి మరియు గౌరవ అధ్యక్షులు నగెల్లి మొగిలి, గ్రామ



కార్యదర్శి వైనాల రాజు, ఉపాధ్యక్షులు పున్నం రాజు, వైనాల జంపయ్య, పున్నం వినోద్, మర్రీ కుమార్ యాదవ్, టీ శ్రీనాథ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నల్లబెల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ నానబోయిన రాజారాం తెలంగాణా వీరవనీత చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి కార్యక్రమాన్ని అధికారికంగా జరిపించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోత్ సారంగపాణి, మామిండ్ల వీరయ్య పల్లి సర్పంచ్ మహేందర్, దళిత వివిధ సంఘాల నాయకులు పరికి కొర్నెల్ కొత్త గట్టు ప్రభాకర్, మామిడి వేణు, పొడెటి సాగర్, అనీల్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### దుగ్గొండిలో..

చాకలి ఐలమ్మ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సర్పంచ్ రేవూరి సురేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని ముద్దునూర్ గ్రామంలో ఆదివారం చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి ఘనంగా రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల కోసం నిరంతరం పాటు పడ్డారన్నారు. భూమి కోసం, భుక్తి కోసం పేద ప్రజల కోసం పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొంగర అరుణ రవి, రజక సంఘం నాయకులు రమేష్, కుమారస్వామి, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలి

**-ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**దుగ్గొండి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం కృషి చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని మందపల్లి గ్రామంలో ఆదివారం వివిధ పార్టీల నుండి పెద్ది సమక్షంలో పలువురు పార్టీలో చేరారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తను కాపాడుకుంటామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలుస్తు న్నాడన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొగ్గం మహేందర్, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్ రావు, ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్, నూతనకంటి శ్రీనివాస్, రంగు వెంకటేశ్వర్లు, కంచరకుంట్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాయి సంఘం ఉమ్మడి జిల్లా ఇన్చార్జిగా మురళి

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జిగా చెన్నారావుపేట గ్రామానికి చెందిన ఎడ్ల మురళీ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డివి నరేందర్ రావు నియామక పత్రాలు జారీ చేశారు. కాగా మురళీ గతంలో మండల నియోజకవర్గ జిల్లా స్థాయి నాయి బ్రాహ్మణ సంఘాల్లో పలు కీలక పదవులు నిర్వహించారు. నాయి బ్రాహ్మణులను ఏకం చేసి సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారు. ఈయన యొక్క సేవలను గుర్తించిన రాష్ట్ర కార్యవర్గం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జిగా నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యతలు అప్పగించుటకు సహకరించిన రాష్ట్ర బాధ్యులకు నరేందర్ రావు నాయికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జిగా మురళి నియామకం పట్ల మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సమ్మెట భిక్షపతి, ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్, ఎడ్ల మల్లయ్య, జంపాల శ్రీనివాస్, సూత్ర సుధాకర్, ఎడ్ల కుమార్ తదితరులు అభినందించారు.

## మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

మండలంలోని పాత ముగ్ధుంపురం గ్రామానికి చెందిన హైదర్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్ పరామర్శించారు. మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట చిట్టె లింగయ్య, పోలేపెల్లి భిక్షపతి, రంజిత్ కుమార్, పటాన్ యాకూబ్, షేక్ పాష, పటాన్ సఫీ తదితరులు పాల్గొన్నారు.



# అయ్యో ప్రభుత్వ పాఠశాల.. అంతా బురదమయం

**-ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులు -పట్టించుకోని పాలకులు అధికారులు**

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

పచ్చని చెట్లు సుందరమైన వాతావరణం చదు నుగా ఉండే క్రీడా మైదానంతో తులతూగాల్సిన ప్రభుత్వ పాఠశాల మురుగునీరు బురదమయం తో అధ్వానంగా మారిన దుస్థితి మండల కేంద్రం చెన్నారావుపేటలో నెలకొంది. ప్రధాన రహదారి చెంతనే ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలు అంగన్వాడీ కేంద్రం కొనసాగుతున్నాయి. ఇదే పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు నిత్యం వచ్చి వెళుతుంటారు. ప్రైవేట్‌కు ధీటుగా ఆదర్శంగా కొనసాగాల్సిన ఈ పాఠశాల ప్రస్తుతం కడు దయ నీయ పరిస్థితులు కొట్టుమిట్టాడుతుంది. మైదాన



ప్రాంతం అంతా వర్షం నీరు మురుగు నీరు నుంచి దుర్గందాన్ని తలపిస్తుంది. లోనికి వెళ్లా లంటే విద్యార్థులు నానా ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. దీనికి తోడు నీరు నిల్వ ఉండడం మూలంగా దోమలు వృద్ధి చెంది విద్యార్థులు వ్యాధుల బారిన పడుతున్నారు. ఎవరికీ పట్టింపు లేదు..కాగా చినుకు పడితే చిత్తడి అవుతున్న పాఠశాలను ఎవరు పట్టించు కోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు. మురుగు నీరు బుం దతో నిత్యం సావాసం చేస్తున్న సంబంధిత అధి కారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని అటువైపు కూడా చూడడం లేదంటున్నారు. మన ఊరు మన బడి పథకం ద్వారా పాఠశాలలో ఆదర్శంగా తీర్చి దిద్దాలని ప్రభుత్వం లక్షల రూపాయలు మం జూరు చేస్తున్న ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న =ట్లుగా మారింది అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అద్వానంగా మారిన పాఠశాల బాగుపడేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# కమ్మపల్లి గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం



**నర్సంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

కమ్మపల్లి గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు చేపట్టారు. పెద్దలు ఏఐసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం నర్సంపేట మండల పార్టీ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ ఆధ్వ ర్యంలో కమ్మపల్లి గ్రామంలో ఆదివారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం చేయడం జరి గింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కొలిపాక రాజాలు, చిట్టోజు రాము, కోమాండ్ల భాస్కర్ రెడ్డి, అల్లే నవీన్, సంకటి మల్లారెడ్డి, సంకటి శ్రీనివాస్ రెడ్డి, అజ్మీరా స్వామి, వాగ్య, మిట్టగడుపుల రవి, సాంబయ్య, పంజాల శ్రీనివాస్, దొడ్డ జైపాల్ రెడ్డి, కోమాండ్ల ప్రసాద్ రెడ్డి, కోమాండ్ల విద్యాసాగర్ రెడ్డి వీరితో పాటు కార్యక్రమంలో మండల పార్టీ జనరల్ సెక్రటరీ మధు, మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు కొర్ర శోభన్ బాబు, జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ చేరాలు, మండల పార్టీ యూత్ అధ్యక్షులు అశోక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సతీష్, మాజీ ఎంపీటీసీ బాలు మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంతులేని అభిమానం..



**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ బాబుకు ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు**

**పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కారం**

**గట్టమ్మ దేవాలయంలోని గట్టమ్మను దర్శించుకున్న వైనం**

**గట్టమ్మ దేవాలయం నుండి గాంధీ సెంటర్ వరకు ర్యాలీ**

**ములుగు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**

బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా నియామకమై మొదటి సారిగా ములుగుకు వచ్చినందున బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తమ అంతులేని అభిమానం చాటుకున్నారు. జిల్లాలోని నలుమూలల బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు వేలాది మంది ములుగు గట్టమ్మ దేవాలయం వద్దకు వచ్చి ఆయనకు శాలువాలతో సన్మానించి తమ అభిమానం వెలిబుచ్చారు. గట్టమ్మ దేవాలయంలోని గట్టమ్మ తల్లిని దర్శించుకొని తన భక్తి భావాన్ని చాటుకున్నారు. ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా సామాజిక కార్యకర్తగా పేదల పాలిట పెన్నిధిగా, ఆపద సమయంలో ప్రతి ఒక్కరిని ఆదుకునే ఒక మంచి వ్యక్తిగా కాకుల మర్రి లక్ష్మణ బాబుకు జిల్లా ప్రజల్లో పేరుంది. గత ఎన్నికల్లో ఏటూరునాగారం జడ్పీటీసీగా పోటీ చేసేందుకు సన్నద్ధమైన క్రమంలో ఆయనకు కాదని, ములుగు మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన కుసుమ జగదీశ్వర్‌కు జడ్పీటీసీ టికెట్ కేటాయించగా, పార్టీ అధిష్టానం ఆదేశానుసారం తాను పోటీ నుండి విరమించుకొని జగదీశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకున్నారు. ఆ తరువాత జగదీశ్వర్ జడ్పీ చైర్మన్ కావడం, ఆయన అనుకోని రీతిలో అకాల మరణం చెందడంతో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఖాళీ అయింది. జడ్పీ వైస్ చైర్మన్‌గా ఉన్న బడే నాగజ్యోతిని జడ్పీ చైర్మన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్ష పదవి ఖాళీగా ఉంది. దీనితో జిల్లాలోని ఏటూరునాగారం మండలం రామన్న గూడెంకు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాకుల మర్రి లక్ష్మణ్ బాబుకు ములుగు జిల్లా అధ్యక్ష పదవిని అప్పగించారు. ఈ నేపథ్యంలో ఆయన ములుగుకు రావడంతో ములుగు జిల్లాలోని 9 మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వచ్చి ఆయనకు హృదయపూర్వకంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన వెంట రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, జడ్పీ ఫ్లోర్ లీడర్ తుమ్మల హరిబాబు, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, ఏటూరునాగారం ఎంపీపీ విజయ నాగరాజు, గోవిందరావుపేట ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ములుగు, వెంకటాపూర్ మండలాల అధ్యక్షులు బాదం ప్రవీణ్, లింగాల రమణారెడ్డి, డీసీసీబి డైరెక్టర్లు మాడ్గుల రమేశ్, ఎర్రబెల్లి గోపాల్ రావు, జిల్లా నాయకులు మల్క రమేష్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, యూత్ జిల్లా నాయకులు కోగిల మహేశ్, మల్లంపల్లి సర్పంచ్ చందా చక్రపాణి, ఆత్మ డైరెక్టర్ చందా చక్రపాణి, బిఆర్ఎస్ నాయకులు మసర గాని వినయ్ కుమార్, గోపాల్ రెడ్డి, పెరుక నర్సింగరావు, పెరుక కోటేశ్వర్ రావు, బుల్లెట్ ఓదెలు, చంటి భద్రయ్య, డా.అమర్ సింగ్, ఆకిరెడ్డి రామ్మోహన్ రావు, నర్ర భద్రయ్య, మేరుగు సంతోష్, చెన్న విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఎంపీపీ సహకారంతో 50 కిలోల బియ్యం అందజేత



**ములుగు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**

మండలంలోని మహ్మద్ గౌస్ పల్లె గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయిన తిక్క శ్రీను కుమారుడు తిక్క బన్నీ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబానికి ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ ఆదేశానుసారం ఆమె సహకారంతో 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు సూరపు యువరాజు, ఎంపీటీసీ జన్నారపు శ్రీను, వార్డు సభ్యులు ఉప్పుల రవి, పసుల కార్తీక్, ప్రధానకార్యదర్శి ఇనుముల రమేష్, ఉపాధ్యక్షులు గాయం రమేష్ రెడ్డి, ఎసీ సెల్ అధ్యక్షులు జన్నారపుర అశోక్, సీనియర్ నాయకులు నరాల రవి, ఇరువాల యుగెందర్, తోట మల్లయ్య, పసరగొండ రవి, ఎక్కటి నర్సి రెడ్డి, సలేంద్ర బుచ్చయ్య, దైనంపల్లి బాబు, పసుల నర్సయ్య, ఎండీ. అజీజ్, మైస బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి టికెట్ కోసం రాజు నాయక్ దరఖాస్తు



**ములుగు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**

బిజెపి ములుగు నియోజకవర్గ అభ్యర్థిగా టికెట్ కోసం భూక్య రాజు నాయక్ హైద రాబాద్‌లోని బిజెపి కార్యాలయంలో ఆదివారం దరఖాస్తు చేసుకున్నారు. ములుగు నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతం కోసం ఆయన గత కొన్నేళ్లుగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో ములుగు బిజెపి అభ్యర్థిగా పార్టీ తనకు టికెట్ ఇవ్వాలని ఆశిస్తున్నాడు. ఆయన వెంట బిజెపి జిల్లా కార్యదర్శి శ్రీలమంతుల రవీంద్రాచారి, కార్యాలయ కార్యదర్శి చల్లూరి మహేందర్, కిసాన్ మోర్చచ జిల్లా అధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు, ప్రచార కార్యదర్శి రుద్రారపు సురేష్, నాయకులు వైద్యుల తిరుపతి రెడ్డి, రమేష్, అంజిరెడ్డి, రాజిరెడ్డి వెంకట్రామ్, సురేష్, రామన్న, బోడ నవీన్ నాయక్, గంగారం మండల అధ్యక్షులు జనగాం వెంకన్న, కొత్తగూడ మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి, నాయకులు మురళి, తోటకురి మధు, గంగరాం మండల ప్రధాన కార్యదర్శి శివరాం నాయక్, మాజీ అధ్యక్షుడు పూజారి రవి, రూప్లా నాయక్, పెనుక రామయ్య తదితరులు ఉన్నారు.

## ముదిరాజ్ న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులుగా రవీందర్

**ములుగు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**



ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన సాద రవీందర్‌ను సామాజిక ముదిరాజ్ న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులుగా నియ మిస్తూ, సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏషబోయిన సాంబయ్య యాదవ్ ఆదివారం ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో యాదవ, ముదిరాజులు కలిసి 32 శాతం జనాభా ఉన్నారని, మొదటి నుండి ఈ సామాజిక వర్గాలు దగ్గరగా ఉంటాయని అన్నారు. ఈ రెండు సంఘాలను సమన్వయం చేస్తూ పోరాటం చేస్తే రాష్ట్ర రాజకీయాలలో మార్పు తీసుకువచ్చి బహుజన రాజ్యాధికారాన్ని సాధించవచ్చునని వారు తెలిపారు. సామాజిక న్యాయవేదిక ద్వారా బహుజన వర్గాలను ఐక్యం చేయుటకు కృషి చేయడం హర్షణీయమని వారు పేర్కొన్నారు. కాగా ఉన్నత విద్యావంతుడైన సాద రవీందర్ రాజకీయ సమీకరణాలను మార్చడం గొప్ప నేర్పరి అని సాంబయ్య యాదవ్ తెలిపారు.

## ఏజెన్సీలో రక్షణ చర్యలేవీ..?

**-తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మైపతి అరుణ్‌కుమార్**





**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

ఆదివారం ఆదివాసీ హక్కులు చట్టాలు అమలు కోసం కన్నాయిగూడెం మండల కేంద్రంలో ఆదివాసీ యువజన సదస్సు ఆదివాసీ విద్యార్థి సంఘం(ఏఎస్‌యు) రాష్ట్ర కార్యదర్శి కూర్సం శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకి ముఖ్యఅతిథిగా తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మైపతి అరుణ్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడెం బాబు, ఆదివాసీ రాజకీయ విశ్లేషకులు పాయం రాజేందర్ హాజరయ్యారు. అనంతరం సదస్సులో డాక్టర్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీల జీనవం రాను రాను దిన దిన గండంగా మారిందని, గడిచిన తొమ్మిదన్నర సంవత్సరాల కాలంలో ఆదివాసీల రక్షణ చర్యలు కరువయ్యాయి అని వాపోయారు. ఆదివాసీ నిరుద్యోగం పెరిగిపోయిందని అన్నారు. ఆదివాసీల కోసం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ(ఐటీడీఏ)లు ఉన్నపటికీ వాటి పరిపాలనలోని నియమాలను ప్రభుత్వం ఆంటలు విధించి పరిపాలన చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంకి పెడరల్ అధికారులు ఉన్నప్పటికీ వాటిని ఉపయోగించకుండ ఆదివాసీలకు అన్యాయం చేస్తుందని అన్నారు. ఆదివాసీ నిరుద్యోగులు ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాల కోసం ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు. ఓట్ల కోసం వచ్చే రాజకకీయ పార్టీల నాయకులను ఏజెన్సీ డిఎస్సీ, ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాలపై నిలధీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి రాష్ట్ర ప్రచార కార్యదర్శి గవిడి నాగబాబు, కార్యదర్శి మల్లెల వెంకట్, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు గుండ్ల పాపారావు, విద్యార్థి నేత పోలెబోయిన రాకేష్, యానక సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణా రెడ్డి**

**వెంకటాపూర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**



బహుజన చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని బిఆర్ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి అన్నారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు చాకలి ఐలమ్మ 38 వ వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా అభ్యున్నతికి రాష్ట్ర సర్కారు చేపట్టిన కార్యక్రమాలు దేశానికి ఆదర్శమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు వీరనారీ చాకలి ఐలమ్మ స్ఫూర్తిని స్మరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతిలను ప్రభుత్వ పరంగా నిర్వహిస్తున్నందుకు సిఎం కేసిఆర్‌కు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సాధన ఉద్యమంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఇమిడి ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ కులాల మహిళల అభ్యున్నతికి కృషిచేస్తుందని రమణారెడ్డి పేర్కొన్నారు.

## చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలి

**బిసి అభివృద్ధి జిల్లా అధికారి లక్ష్మణ్**

**ములుగు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు పోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి లక్ష్మణ్ అన్నారు. సంక్షేమ భవన్‌లో ఉదయం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత, తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరవనిత అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ భవన కార్యాలయ సిబ్బంది, బీసీ వెల్ఫేర్ శాఖ ఉద్యోగులు సరిత, మానస, జీవన్, విజయ్ కుమార్, కుమారస్వామి, ఐలయ్య మరియు నాల్గవ తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు.



# బిఎంఎస్ వ్యూహాత్మక పోరాటాలతో ఏరియర్స్ చెల్లింపు



**కోల్‌బెల్ట్, సెప్టెంబర్10, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికులకు 11వ వేతన ఒప్పందంకు సంబందించిన ఏరియర్స్‌ను తక్షణమే విడుదల చేయాలని బీఎంఎస్ వ్యూహాత్మక పోరాటాలు చేపట్టినందున ఈనెల 21న చెల్లించుటకు సింగరేణి యాజమాన్యం అంగీకరించిందని ఆ సంఘం భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ ప్రకటించారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోలిండియా మాదిరిగా ఎన్‌సిడబ్ల్యూఏ కార్మికులకు 23 మాసాల ఏరియర్స్‌ను ఒకే సారి చెల్లించాలని గత కొంత కాలంగా బీఎంఎస్ సింగరేణి యాజమాన్యంపై పలు రకాల ఒత్తిడి తీసుకురావటం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా కోలిండియా కార్మికులతో పాటు సింగరేణి కార్మికులకు 11వ వేజ్‌బోర్డు ఏరియర్స్ చెల్లించాలని కొత్తకాపు లక్ష్మారెడ్డి సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావటం జరిగిందని అన్నారు. బిఎంఎస్ పోరాటాల ఫలితంగా ఈనెల 21న ఏరియర్స్ ఇచ్చేందుకు సింగరేణి యాజమాన్యం ఒప్పుకుందన్నారు. అదే విధంగా గత ఆర్థిక సంవత్సరంలో సింగరేని సంస్థ ఆర్జించిన లాభాల నుండి 700 కోట్లను వాటా రూపంలో చెల్లిస్తామని ప్రకటించిందని, నేటి వరకు తేదిని ఖరారు చేయలేదని అన్నారు. సింగరేణి కార్మికులకు లాభాల వాటా 35 శాతం చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థకు బకాయి పడిన జెన్‌కో, ట్రాన్స్‌కో సంస్థలు వెంటనే చెల్లించాలని గత కొంత కాలంగా బీఎంఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. సింగరేణి సంస్థకు సంబందించిన నిధులను ఇతర అవసరాలకు వాడుకోవటంతో పాటు నిధులను సైతం ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో నాయకులు వెలబోయిన సుజేందర్, కొండపాక సాంబయ్య, ఆర్ నర్సింగరావు, పాండ్రాల మల్లేష్, గట్ల మల్లారెడ్డి, కడారి శంకర్, రఘుపతిరెడ్డి, ఓరం లక్ష్మన్, పని రమేష్, ఎండి యూసుఫ్, దామోదర్‌రావు, అల్లం శ్రీనివాస్, సరోత్తంరెడ్డి, తాండ్ర మొగిలి, బోయిన వెంకటస్వామి, మారం లక్ష్మన్ పాల్గోన్నారు.

# కార్మిక పక్షపాతి జనక్‌ప్రసాద్‌కు అసెంబ్లీ టిక్కెట్ ఇవ్వాలి



**కోల్‌బెల్ట్, సెప్టెంబర్10, ప్రభాతవార్త :** గత 35 ఏళ్ల నుండి కార్మిక క్షేత్రంలో పనిచేస్తున్న కార్మిక పక్షపాతి బి జనక్‌ప్రసాద్‌కు అసెంబ్లీ టికెట్‌ను కాంగ్రేస్ పార్టీ నుండి కేటాయించాలని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య కోరారు. ఆదివారం పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో పుట్టి పెరిగిన జనక్‌ప్రసాద్ కార్మిక నాయకుడుగా ఎదిగి సింగరేణిలో క్లర్క్‌గా విధులు నిర్వహిస్తూనే, సింగరేణిలో సిక్కాను ఏర్పాటు చేసి సంజీవరెడ్డి నాయకత్వంలో ఐఎన్‌టియుసిలో కీలక నేతగా ఎదగారని అన్నారు. 1983 నుండి 1991 వరకు రాజీవ్‌గాంధీతో, వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో కూడి అత్యంత సన్నిహితుడుగా పనిచేయటం జరిగిందన్నారు. సింగరేణిలో గత 35 ఏళ్ల కార్మికుల సంక్షేమం, హక్కుల సాధన కోసం విశేషంగా కృషి చేయటంతో కార్మిక పక్షపాతిగా నిలిచారని అన్నారు. అధిష్టానం గుర్తించి రామగుండం అసెంబ్లీ టికెట్‌ను కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ వైస్ ప్రసిడెంట్ పసునూటి రాజేందర్, నాయకులు సిరంగి రాజయ్య, వేణుగోపాల్, బొర్ర రాంబాబు, శనిగరం శ్రీనివాస్, సిహెచ్ లక్ష్మినారాయణ, పోనగంటి క్రిష్ణ, రాజేష్, బండి వెంకటేష్, నాగరాజు, అశోక్, దేవిలాల్, రంజిత్ పాల్గోన్నారు.

## కేయూలో మూసివేసిన హాస్టల్స్ తక్షణమే తెరువాలి

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 10 ప్రభాతవార్త :** కేయూలో మూసివేసిన పీజీ, పీహెచ్‌డీ హాస్టళ్లను తక్షణమే రీ ఓపెన్ చేసి విద్యార్థులందరికి మెస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్‌చేస్తూ ఆదివారం కేయూలోని పీజీ, పరిశోధక విద్యార్థులు కేయూ వీసీ బిల్డింగ్ ముందు ధర్నా చేశారు. కొంతకాలంగా కేయూలో వీసీ, రిజిస్ట్రార్లు చేసిన తప్పులకు హాస్టల్స్ మూసివేసి పీజీ, పీహెచ్‌డీ చదువులకు దూరం చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం చాలా అన్యాయమని ఆవేదన వ్యక్తంచేశారు. యూనివర్శిటీలో మీరు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి హాస్టల్స్ మూసివేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రిటైరు అయిన మీరు వీసీ,రిజిస్ట్రార్‌గా కొనసాగవచ్చు కానీ అడ్మిషన్ ఉన్నప్పటికీ నాన్ బోర్డర్గా చిత్రీకరించడం గురువింద గింజ సామెతను గుర్తుచేస్తున్నదని ఎద్దేవా చేశారు. యూనివర్శిటి చరిత్రలో రిసెర్చ్ స్కాలర్స్ హాస్టల్స్ మూసిన దాఖలాలు లేవని కానీ యూనివర్శిటీ అధికారులు కుట్ర పూరితంగా మూసివేయడం చాలా దుర్మార్గమైన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత విశ్వవిద్యాలయాల అధికారులు స్పందించి టెట్, సెట్, డీఎస్సీ, జెఎల్, గ్రూప్2 ఇతర సెమిస్టర్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని రీసెర్చ్ స్కాలర్ హాస్టల్ రూమ్స్‌కు వేసిన తాళాలను తొలగించాలని, పరిశోధక విద్యార్థులందరికి హాస్టల్ వసతి కల్పించాలని డిమాండ్‌చ ఏశారు. ఆంధ్ర ప్రాంత ప్రొ.కేయూ రిజిస్ట్రార్ టి.శ్రీనివాసరావును తక్షణమే తొలగించాలని, కనీస అర్హత లేని హాస్టల్‌జేడీ, ఏడీలను వెంటనే తొలగించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కుర్మా అధ్యక్షులు తాళ్లపల్లి నరేష్‌గౌడ్, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి మంద భాస్కర్, పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహరావు, ఎంఎస్ఎఫ్ ఇన్‌చార్జి వడ్డెపల్లి మధు, పరిశోధక విద్యార్థులు మాదాసి రమేష్,గుండేటి సుమన్, సోమరాజు, విష్ణు, గుండుసురేష్, సాంబయ్య,సంపత్, జానకి రామ్, ఆశీర్వాదం, విజయ్, ఎలికట్టె సతీష్, రంగు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఏడవ రోజుకు చేరిన
# కేయూ రిలే నిరాహారదీక్షలు

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 10 ప్రభాతవార్త :** యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులర్ చేయాలని కేయూ అధ్యాపకులు డాక్టర్ తిరునరి శేషు డిమాండ్‌చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి కాకతీయ యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్‌డీ.ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం కేయూలోని పరిపాలన భవనం ముందు టెంట్ వేసి నిరసన కార్యక్రమాన్ని తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్‌జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఆర్‌డి.ప్రసాద్ మాట్లాడుతూ గత 131రోజులనుంచి వివిధ రకాలుగా ఆందోళన, పోరాటాలు చేస్తున్నాకానీ ప్రభుత్వం దిగరాకపోవడం మూలంగా గత్యంతరం లేనిపరిస్థితుల్లో ఈ టెంట్ వేసి నిరసన తెలియచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి పిలుపునిచ్చారు. గతంలో ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని చెప్పిందని ఆ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్‌చేశారు. ఈరోజు దీక్షలో డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, డాక్టర్ దామెర భిక్షపతి, డాక్టర్ బ్రహ్మయ్య కూర్చోగా కార్యక్రమంలో డాక్టర్ చికటి శ్రీనివాస్, డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ సుచరితపాల్, డాక్టర్ రవికుమార్, రాజేష్‌రెడ్డి, సత్యజుల, డాక్టర్ నాగయ్య, డా.కల్పన, డాక్టర్ లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# శ్రీవేటవెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు

**- పూజాకార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే హరిప్రియనాయక్ -దాతల సహకారంతో 15లక్షల వ్యయంతో నిర్మించిన శ్రీనివాసమ్ కళ్యాణ మండపం ప్రారంభం**





**గార్ల, సెప్టెంబర్10 ప్రభాతవార్త:** మండల పరిధి మర్రిగూడెం గ్రామసమీపంలో కోరుకున్న భక్తులకు కొంగుబంగారంగా వెలసిన వేట వెంకటేశ్వర ఆలయంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజాకార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్ పాల్గొని సర్పంచ్ భూక్య బుజ్జి, ఎంపిపి మూడ్‌శివాజీ చౌహన్, ఆలయ చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, శ్రీనివాసమ్ కళ్యాణమండప ప్రముఖ దాత, పరుచూరి కుటుంబరావు, భక్తులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీనివాసమ్ కళ్యాణమండపంలో వెంకటేశ్వరస్వామి వ్రతం, ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించిన దాతలు పరుచూరి కుటుంబరావు, దాతల సహకారంతో 15లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన శ్రీనివాసమ్ కళ్యాణమండపంను ఆమే సందర్శించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ భూక్య బుజ్జి, ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, ఆలయ కమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, రైతుబంధు మండల కన్వీనర్ పానుగంటి రాధాకృష్ణ, దాతలు పరుచూరి కుటుంబరావు, వేమిశెట్టి శ్రీనివాసరావు కవిత దంపతులు, ఆలయ అర్చకులు రామాయణం రామాచార్యులు, రామాయణం మధు, తదితరులున్నారు.

## ధనియాకుల రామారావుకు ఉత్తమ పురస్కారం



**గార్ల, సెప్టెంబర్10 ప్రభాతవార్త:** మండలంలో కాంగ్రేస్‌పార్టి బలోపేతానికి తనవంతుగా కృషి చేసినందుకు గాను మండల కాంగ్రేస్‌పార్టి అద్యక్షులు ధనియాకుల రామారావుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రేస్ కమిటి(టిపిసిసి) నుండి ఉత్తమ పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్‌లో లింగంపల్లిలోని ఆర్టిసి కళ్యాణం మండపంలో శనివారం జరిగిన బ్లాక్, మండల అద్యక్షుల శిక్షణాకార్యక్రమంలో భాగంగా ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందించారు. జిల్లా అద్యక్షులు భరత్‌చంద్రారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. పార్టి అధికారంలో లేకపోయిన గత రెండు సంవత్సరాలుగా ప్రజాసమస్యలపై పరాష్కీరం కోసం ప్రభుత్వంతో అనేక పోరాటాలు చేయడమే కాక, మండలంలో కార్యకర్తలను వెన్నుతట్టి ప్రోత్సహిస్తు అండగా నిలుస్తు పార్టి తరుపున నిలబడిన వార్డుసభ్యులను, సర్పంచ్, ఎంపిటిసి, గెలుపించుకోవడం కోసం ఎంతో కృషి చేశారని, గ్రామాలలో గ్రామశాఖలను ఏర్పాటు చేసి, బూత్ ఎన్‌రోల్స్‌ను నియమించి పార్టి పటిష్టతకు కృషి చేసినందుకు గాను టిపిసిసి నుండి ఉత్తమ పురస్కారం అందించినట్లు మండల అద్యక్షులు ధనియాకుల రామారావు తెలిపారు.

## బీపీఈడీ, ఎంపీఈడీ లా పరీక్షలు వాయిదా

**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 10 ప్రభాతవార్త :** కేయూ పరిధిలో ఈనెల 12నుంచి జరగబోయే బీపీఈడీ, ఎంపీఈడీ, లా పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిఆరు. ఈ పరీక్షల షెడ్యూల్‌ను త్వరలో వెల్లడిస్తామని వారు తెలిపారు.

# యుద్ధ ప్రాదిపధికంగా సాగుతున్న మేరీ మట్టి మేరీ దేశ్

- పార్టీలకు అతీతంగా ప్రజల నుండి అశేష స్పంధన
- కుల మతాలకు ప్రాంతాలకు అతీతంగా విజయవంతం
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు





**వరంగల్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మేరీ మట్టి మేరీ ధేశ్ వరంగల్ తూర్పులో యుద్ధ ప్రాదిపధికంగా సాగుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరంగల్ తూర్పు కంటెస్టుడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. ఆదివారం నగరంలో మేరీ మట్టి మేరీ ధేశ్ కార్యక్రమం 34వ డివిజన్‌లో బిజెపి ప్రచారకార్యదర్శి బైరి శ్యాం సుందర్ ఆధ్వర్యంలో స్థానిక రామాలయంలో దేశాయ్‌పేట 13వ డివిజన్ అధ్యక్షులు జన్ను సుబ్రహ్మణ్యం ఆధ్దర్యంలో స్థానిక కాళికామాత ఆలయంలో కుసుమ సతీష్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఐక్యత చాటడమే దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రధాన లక్ష్యంగా మేరీ మట్టి మేరీ ధేశ్ కార్యక్రమం ద్వారా ప్రతి గడప నుండి పవిత్ర మట్టిని సేకరించి అమరవీరుల త్యాగాల ఫలితంగా దేశ రాజధాని ఢిల్లీలో స్మృతి వనం నిర్మించడం ప్రతి భారతీయుడు గర్వించ దగ్గ విషయం అన్నారు. దేశ స్థాయిలో ప్రతి గడపనుండి పవిత్ర మట్టిని సేకరించి దేశ రాజదాని ఢిల్లీకి కుల మతాలకు ప్రాంతాలకు పార్టీలకు అతీతంగా పంపించి విజయవంతం చేయడం దేశంపై భక్తిని భాధ్యతను పెంచిందని అన్నారు. పార్టీలు వేరైనా మతాలు వేరైనా మనది ఒకే దేశం అన్నది సాటి చెప్పాల్సిన అవసరం ఉన్నదని దేశ ఐక్యత చూపించాలని లేనిచో ప్రతీ ఒక్క దేశద్రోహి హిందువుల గురించి సనాతన ధర్మం గురించి హేళన చేసి మాట్లాడుతారని హెచ్చరించారు. జీ 20తో ప్రపంచ దేశాలు భారత దేశం వైపు చూస్తుంటే అధికార దాహం కోసం సెక్యులర్ పార్టీలతో కలిసి హిందువాదులపై దాడులు చేస్తున్నారని దేశంలోని హిందూ వాదులు అందరూ ఏకథాటిపైకి వచ్చి ధర్మాన్ని దేశాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్‌షా, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, సామల నిరంజన్, యాదనాల శ్రీలత, మార్త ఉషారాణి, సూత్రపు ప్రసాద్, బండి అనిల్, గడల కుమార్, అపురూప సాయి డివిజన్ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట ఎమ్మెల్యే టిక్కెట్ కోసం చీటూరి అశోక్ దరఖాస్తు

- వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి అవకాశం కల్పించాలని వినతి



**వరంగల్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించాలని ఆ పార్టీ యువనేత చీటూరి ఆశోక్ ఆదివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఎన్నికల భాధ్యులకు తన ధరఖాస్తు ప్రతాన్ని అందజేశారం. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి అవకాశం కల్పించాలని ఇప్పటివరకు రాష్ట్ర పార్టీ ఆదేవాల మేరకు ప్రతీ కార్యక్రమంలో శక్తివంచన లేకుండా కృషి చేశానని ఇంచార్జీలు అబ్సర్వర్లు పూర్తిస్థాయిలో వర్ధన్న పేటలో విచారణ జరిపి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. వర్ధన్న పేట నియోజక వర్గంలో ఎస్సీ అభ్యర్థిగా బలమైన సామాజిక వర్గంకు చెందిన వ్యక్తిగా వ్యక్తిగత సంబంధాలు కలిగిన నాయకునిగా గుర్తించాలని కోరారు. అధికార పార్టీ బలం బలహీనతలతో పాటు అభివృద్ధి తప్పుల తడకలపై అవగాహన ఉందని అవకాశం కల్పిస్తే వర్ధన్న పేట నియోజకవర్గంలో బిజెపిని గెలిపిస్తానని అన్నారు. జిల్లాలో నియోజకవర్గంలో సుపరిచితున్ని వాణిజ్య వ్యాపారం రంగాల్లో తనకంటూ ఓ గుర్తింపు ఉందని పార్టీ అధిష్టానం ఓ అవకాశం కలిపిస్తే గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారం. ఈ కార్యక్రమంలో బిజెపి వర్ధన్న పేట పట్టణ అధ్యక్షుడు చిటూరి రాజు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మపురి వెంకన్న, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్పుట్ సబ్సిడీ చెక్కుల పంపిణీతో రైతుల సంబరాలు

- బీఆర్ఎస్‌తోనే రైతుల సంక్షేమం - ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్‌రెడ్డి



**నెక్కొండ, సప్టెంబరు 10 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగల మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని, రైతుల సంక్షేమం, వారి ఆర్థికాభివృద్ధి ఒక్క బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్‌రెడ్డి అన్నారు. నెక్కొండ మండలానికి రూ. 8కోట్ల ఇన్పుట్ సబ్సిడీ విడుదల కాగా ఆదివారం అలంకానిపేట క్లస్టర్ గ్రామాల్లో నష్టపోయిన బాధిత రైతులకు ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా వారికి చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో తొలిసారి ఇన్పుట్ సబ్సిడీ ద్వారా నష్టపోయిన రైతులకు రూ.10వేల ఆర్థికసాయం అందించిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. పంట ఏదైనా నష్టపోయిన ప్రతీ రైతుకు ఎకరాకు రూ.10వేల చొప్పున ఇస్తానని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు నేడు నర్సంపేట నియోజకవర్గంలో ఇన్పుట్ సబ్సిడీ చెక్కులను అందించే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈసందర్భంగా అలంకానిపేట, బొల్లికొండ గ్రామాలకు చెందిన 818ఎకరాలలో మొత్తం రైతులు 967మందికి రూ.80.20లక్షల విలువైన చెక్కులు అందచేయడం జరిగిందన్నారు. ప్రత్యేక చొరవతో ఇన్పుట్ సబ్సిడీ ద్వారా చెక్కులను అందచేసిన సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్‌రెడ్డికి నర్సంపేట రైతాంగం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రమేష్, జడ్పీటీసీ సరోజ హరికిషన్, పాక్స్ చైర్మన్లు మారం రాము, జలగం సంపత్‌రావు, కొమ్ము రమేష్‌యాదవ్, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, సంగని సూరయ్య, ఆవుల శ్రీనివాస్, తాటిపల్లి శివకుమార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ వార్త


# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



**మామునూర్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** ఖిలా వరంగల్ మండలం 43వ డివిజన్ మామునూర్ గ్రామంలో స్థానిక కార్పొరేటర్ ఈదురు అరణ విక్టర్ అధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలతో ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాచర్ల కుమార్ స్వామి, యాకూబ్ ఖాన్, ఈద ప్రభాకర్, ముత్తా రెడ్డి, సొసైటి డైరెక్టర్ నోముల షణ్ముక రెడ్డి, అశోక్ గ్రామ సీనియర్ నాయకులు తధితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ

- నగరంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు



**వరంగల్ సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** తెలంగాణ వీరవనిత చిట్యాల (చాకలి) ఐలమ్మగా గుర్తింపు పొందిన సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన ధైర్య శాలి, భూమి కోసం.భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధురాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరంగల్ తూర్పు కంటెస్టేడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ భాబు మాట్లాడుతూ తెలంగాణ తొలి దశ ఉద్యమంలో మలిదశద్యమంలో నారీ లోకాన్ని ఉత్తేజ పరిచి మేలుకొలుపు బాటలు వేసి వేద ప్రజల పోరాటాల్లో పలకరింపుగా నిలిచిన, తరతరాల తరగని స్ఫూర్తి దాయాకురాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రత్నం సతీష్ షా, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, జిల్లా కార్యదర్శి ముంద్రాతి వెంకటేశ్వర్లు, ఓబీసీ సెల్ అధ్యక్షుడు మహేష్, కొత్తపల్లి రాజేష్ నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత ఆర్యవైశ్య కుటుంబాన్ని పరామర్శ,ఆర్దిక సాయం

**నడికూడ,ప్రభాతవార్త:** నడికూడ మండలంలోని నార్లాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఆర్యవైశ్యులు కొమురవెల్లి రాజేశ్వరి ఇటీవల పరమవదించగా నడికూడ ఆర్యవైశ్య సంఘం వారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు.వారికి ఎల్లపుడు సంఘం తరుపున సహాయసహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షుడు బల్లు రమేష్, ప్రధానకార్యదర్శి యంసాని వెంకటేష్,ట్రెజరర్ అనంతుల ప్రకాశం, వైస్ ప్రసిడెంట్ కాశెట్టి శ్రీనివాస్,గౌరవ అద్యక్షుడు కొమురవెల్లి రమేష్, మరియు సభ్యులు శ్రీకాంత్, రాజు, నాగరాజు, రాజేందర్, రజన్, కుమార్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, సదానందం, ప్రకాశం, వీరేశం తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త

# అక్షయను అభినందించిన ఎమ్మెల్యే

*జనగామ టౌన్, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :*
నీట్ ఫలితాల్లో ర్యాంకు సాధించి సిద్దిపేట మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్‌సీటు పొందిన పార్నంది అక్షయను జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అభినందించారు. జనగామలోని తన క్యాంపు కార్యాలయంలో శాలువాతోసత్కరించి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యధికంగా మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయడంతో ఎక్కువమందికి డాక్టర్ అయ్యే అవకాశాలు లభిస్తున్నాయన్నారు. మొదటి ప్రయత్నంలోనే అక్షయ మెడికల్ సీటుసాధించడం ఆనందంగా ఉందని, అవసరమైతే సిద్దిపేట మెడికల్ కళాశాల నుంచి జనగామకు బదిలీ చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దె సిద్దిలింగంతోపాటు మెడికల్ సీటు పొందిన అక్షయను అభినందించారు. కార్యక్రమంలో అక్షయ తండ్రి వెంకటస్వామి, బీఆర్ఎస్ నాయకులు సతీష్, స్టాలిన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## పసుపుకొమ్ములు అలంకరణలో ఉప్పలమ్మ అమ్మవారు

*జనగామ కల్చరల్, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :*



జనగామ జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ వద్ద ఉన్న ఉప్పలమ్మ గుడిలో అమ్మవారికి 25కిలోల పసుపుకొమ్ములు అలంకరణలో శ్రావణమాసం చివరి ఆదివారం సందర్భంగా అమ్మవారిని పసుపుకొమ్ములు (కంకణాలతో) అలకరించారు. శ్రావణమాసం మొదటి ఆదివారం గాజులతో, రెండోవారం తామర పువ్వులతో, మూడవ వారం చీరలతో, చివరి వారమైన నాల్గవ ఆదివారం పసుపుకొమ్ములతో అలంకరించడం జరిగింది. శ్రావణమాసం నాలుగు ఆదివారాలు ఉప్పలమ్మ అమ్మవారికి అలంకరించిన వీటిని సోమవారం ఉప్పలమ్మ గుడిలో మహిళా భక్తులకు ఇవ్వడం జరుగుతుందని, శ్రావణమాసం చివరి ఆదివారం సందర్భంగా మహిళా భక్తులు బోనాలతో అమ్మవారిని అధికసంఖ్యలో దర్శించుకున్నారు.

## ఏసీపీని సన్మానించిన దళిత నాయకులు

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :*




స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సుందరగిరి శ్రీనివాసరావును డాక్టర్ బీఆర్.అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ సేవా సంఘం పాములనూరు గ్రామశాఖ అధ్యక్షులు కలకోల రమేష్ ఆధ్వర్యంలో శాలువాతో ఆదివారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో దళిత సంఘాల రాష్ట్ర నాయకులు కలకోల యాదగిరి, కలకోల శివకుమార్, కలకోల దాస్, పలాటి సునీల్, కలకోల రఘు, కలకోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి ఉపయోగం

*బచ్చన్నపేట, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :*
యేసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి ఎంతో ఉపయోగపడుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేటీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండి వెంకటరెడ్డి అన్నారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని అప్పుడే ప్రజలందరు అర్థం చేసుకుంటు సురక్షింగా ఉంటారని అన్నారు. ఈ మేరకు ఆదివారం బచ్చన్నపేట గ్రామంలో గల షాలేమ్ చర్చికి ఫౌండేషన్ తరుపున విరాళంగా రూ.50వేలు పాస్టర్ సాల్మన్‌కు అందచేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంధమల్ల ఇస్తారి, రైతుబంధ కోఆర్డినేటర్ బొమ్మెన ఆంజనేయులు, లక్కిరెడ్డి చంద్రారెడ్డి, జిల్లెల రాజిరెడినడ, శ్రీనివాస్, సమ్మయ్య, శ్రీకాంత్‌రెడ్డి, నర్సయ్య, శ్రీను పాల్గొన్నారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

*జనగామ టౌన్, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :*



వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను కలెక్టర్ భవనంలో ఆదివారం అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రవీందర్ అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో జనగామ పట్టణ అధ్యక్షులు ఉల్లెంగుల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు మైలారం వెంకటేశ్వర్లు, మామిడాల రాజు మాట్లాడుతూ తెలంగాణ వీర వనిత, ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని, ఆనాడు నిరంకుశ నిజాం రజాకార్లను, దేశ్‌ముఖ్‌లను ఎదుర్కొన్నదని, నిజాం పాలన, విస్నూర్ దేశ్‌ముఖ్‌కు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు ఐలమ్మ అని కొనియాడారు.కార్యక్రమంలో జనగామ పట్టణ ప్రధాన కార్యదర్శి రాజు, కోశాధికారి అశోక్, ఉల్లెంగుల కృష్ణ, నర్సయ్య, నర్సింగ్, లక్ష్మణ్, నరసింహ, వెంకటేశ్, శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భూమి కోసం భుక్తి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ

*లింగాలఘణపురం, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :*



భూమికోసం భుక్తికోసం దోపిడి నుంచి విముక్తికోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని పురస్కరించుకుని మండలకేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ బహుజన చైతన్యానికి మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక అని, ఐలమ్మ చూపిన తెగువ సామాజికంగా దిగువ ఉన్న జనానికి ప్రేరణ స్ఫూర్తినిచ్చిందని, సాయుధ ఉద్యమ సమయంలో ఐలమ్మ చూపిన ధైర్య సాహసాలు ఎనలేనివని గుర్తుచేశారు. తెలంగాణ పౌరుషాన్ని త్యాగాన్ని భావితరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేశ్, సర్పంచ్ మనోహర్, ఎదునూరి వీరన్న, మండల రజక సంఘం అధ్యక్షుడు దికొండ రాజు, ఎల్లరాజు, కారంపూడి చంనరదం, మోటె వీరస్వామి, మార్కెట్ డైరెక్టర్, బుషిగంపల అంజనేయులు, మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు, గోపాలదాసు ఉపేందర్, కొత్తకొండ గంగాధర్, జంపన్న, యాదగిరి, సుకేష్, ప్రభాకర్, బబ్లూ పాల్గొన్నారు.

## పల్లాకు టికెట్ రావాలని ప్రత్యేక పూజలు

*చిల్పూర్, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :*
చిల్పూర్ మండలకేంద్రంలో శ్రీబుగులు వెంకటేశ్వరస్వామి దేవాలయంలో జనగామ ఎమ్మెల్యే టికెట్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి రావాలని జనగామ జిల్లా బీఆర్ఎస్ యూత్ నాయకులు రాకేష్‌రెడ్డి ఆదేశాల మేరకు చిల్పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు రవిచంద్ర, వారి కుటుంబ సమేతంగా హాజరై ఎమ్మెల్సీ పల్లారాజేశ్వర్‌రెడ్డిపై ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టి దర్శించుకున్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :*



విస్నూర్ దొరల నిరంకుశత్వాన్ని ఎదురించి నిలబడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ అన్నారు. ఆదివారం డివిజన్‌కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో సర్పంచ్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ముందు నిలబడి నిజాం నిరంకుశ పాలనను విస్నూర్ దేశ్‌ముఖ్‌ల పాలనను వ్యతిరేకించిన గొప్ప పోరాట యోధురాలు చిట్యాల చాకలి ఐలమ్మ అని గుర్తుచేశారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుర్రం రాజు, నాయకులు తోట సత్యం, చింత శ్రీనివాస్, కనకం గణేష్, బాబు, గోవిందు అశోక్,గుండె మల్లేశ్ పాల్గొన్నారు.

## బోనమెత్తిన మాజీ సైనికుడు కల్నల్ భిక్షపతి

*చిల్పూర్, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :*



చిల్పూర్ మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలో ముదిరాజులు పెద్దమ్మతల్లికి ఘనంగా బోనాలు సమర్పించారు. ఈకార్యక్రమంలో బోనమెత్తిన మాజీ సైనికుడు డాక్టర్ కల్నల్ భిక్షపతి మాట్లాడుతూ మన సంస్కృతులను సాంప్రదాయాలను అందరూ భక్తిశ్రద్ధలతో కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానంద స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి గుర్రం వెంకటేశ్వర్లు ముదిరాజ్ మండల అధ్యక్షులు జంగిడికుమార్, ముదిరాజ్ శ్రీపతిపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల కిష్టయ్య, గొంగిడి కృష్ణమూర్తి, పిట్టల బాలకృష్ణ, పూలబోయిన నరేష్, నీల కర్ణాకర్, బాపురాజు, యాదగిరి, రాజు, పిట్టల రవి పాల్గొన్నారు.

## గ్రామదేవతలు గ్రామీణ సాంస్కృతిక పునరుజ్జీవానికి ప్రతీకలు

*బచ్చన్నపేట, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :*
గ్రామ దేవతలు గ్రామీణ సాంస్కృతిక పునరుజ్జీవానికి ప్రతీకలు అని కొన్నె గ్రామసర్పంచ్ వేముల వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఆదివారం కొన్నె గ్రామంలోని బంగారు మైసమ్మ ఉత్సవానికి రూ.5016ఉత్సవ నిర్వహణ కమిటీకి విరాళంగా అందించారు. గడిచిన నాలుగు సంవత్సరాలుగా గ్రామంలో గ్రామ దేవతల పండుగలకు తనవంతుగా కృషి చేస్తున్నాని, ప్రజలందరిని చల్లగా చూడాలని మొక్కినట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో తాటికొండ నర్సింహాచారి, కర్రె సంపత్, ముత్యాల బాలస్వామి, మల్లా శ్రీకాంత్, కట్కూరి సిద్దులు, ఉత్సవ కమిటీ సభ్యులు తాటికొండ అంజయ్య, మల్ల బాలయ్య, సిద్దులు, గవ్వల శ్రీను, సురేందర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# కమ్యునిటి భవన శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**తరిగొప్పుల, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :**



ముచ్చటగా మూడవసారి రాబోయేది తెలంగాణ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. తరిగొప్పుల మండలంలోని సోలిపురం, అంకుషాపూర్ గ్రామంలో సీడీఎఫ్ సొంత నిధులతో ఒక్కో భవనానికి ఐదులక్షలు వెచ్చించి ఎస్సీ, పద్మశాలీ కమ్యునిటి భవన నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖచ్చితంగా జనగామ టికెట్ నాకే వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ముచ్చటగా మూడవసారి భారీ మెజార్టీతో ఆశీర్వదించి గెలిపించాలన్నారు. నియోజకవర్గంలో కొందరు పార్టీ విధి విధానాలకు భంగం కలిగిస్తూ కార్యకర్తలను అయోమయంలో పడేస్తున్నారని ఇదంతా సీఎం కేసీఆర్ చూస్తున్నారని కచ్చితంగా సిట్టింగ్ ఎమ్మెల్యేలకే ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. అనంతరం జనగామ జిల్లాకేంద్రంలో ఈనెల 15వ తేదీన మంత్రి దయాకర్‌రావుచే మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవానికి యువత పార్టీ నాయకత్వం, కార్యకర్తలు మండలకేంద్రం నుంచి భారీ ర్యాలీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తెరాస నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీలో క్రియాశీలకంగా పనిచేశా

### -రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు

**స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :**

బీజేపీలోక్రియాశీలకంగా పనిచేశానని గతంలో బీజేపీ తరుపున నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశానని, ఇప్పుడు అభ్యర్థిగా పోటీ చేసే అర్హత తనకే ఉందని బీజేపీ రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పార్టీ ఆదేశానుసారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా బీజేపీ పార్టీ నుంచి జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో పోటీ చేసేందుకు ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్నానని తెలిపారు. 2008లో స్వతంత్ర్య అభ్యర్థిగా, 2018లో బీజేపీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో రెండుసార్లు పోటీచేసి ఓటమి పాలు అయినప్పటికీ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ బీజేపీ పార్టీలో పనిచేస్తున్న క్రమంలో అధిష్టానం తనను నియోజకవర్గం ఇన్‌చార్జిగా నియమించడం జరిగిందన్నారు. ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషిచేస్తూ నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తున్నానని తెలిపారు. పార్టీ ఆదేశిస్తే మరోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి తాను సుముఖంగా ఉన్నానని వెంకటేశ్వర్లు తెలిపారు.



## ఎమ్మెల్యే రాజయ్యకు టికెట్ కేటాయించాలి

**జనగామ టౌన్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :**



జనగామ పట్టణంలో ఆదివారం బేడ బుడగ జంగాల ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్‌నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ తాటికొండ రాజయ్యకు కేటాయించాలని ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జనగామ పట్టణ చౌరస్తానుంచి నెహ్రూపార్కు వరకు కళాకారులు, కోలాటాలు, వేషధారణలతో నిర్వహించారు. ఈసందర్భంగా బుడగ జంగాల జిల్లా నాయకుడు మనోహర్ మాట్లాడుతూ తమ నాయకుడికి టికెట్ ఇవ్వాలని, అన్ని కులాలతోపాటు దళితులకే కాకుండా తమను కూడా అక్కున చేర్చుకున్న ప్రజల నాయకుడు ఎమ్మెల్యే రాజయ్యఅని, తాను ప్రజలు సేవలు చేశారని, వారి అభ్యున్నతికి పాటుపడే నాయకుడని, ఇప్పటికే మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఉపముఖ్యమంత్రిగా స్థానం సంపాదించుకున్న రాజన్నకు మళ్లీ అవకాశం ఇచ్చి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే టికెట్ విషయంలో పునరాలోచించాలని కోరారు. కార్యక్రమంలో మారపాక మనోహర్, సిరిగిరి గాలయ్య, గడ్డం శ్రీనివాస్, గువ్వల రవి,శ్రీహరి, రాహుల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ, కొమురయ్య స్ఫూర్తితో మరోపోరాటానికి సిద్ధం కావాలి

### -పొత్తుల విషయంలో మిత్రద్రోహం చేసిన సీఎం కేసీఆర్

**పాలకుర్తి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :**




భూపోరాట కేంద్రంగా తెలంగాణ రైతన్న సైదా పోరాటానికి నాంది పలికిన ఈ ప్రాంతంలో ఐలమ్మ దొడ్డికొమురయ్యల స్ఫూర్తితో మరోపోరాటానికి ప్రజలు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె కాంస్యవిగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాజీవ్ చౌరస్తా నుంచి గుడివాడ చౌరస్తా మీదుగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభకు ఆయన హాజరై మాట్లాడుతూ భూపోరాటం కేంద్రంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రాజకీయ పొత్తుల విషయంలో మిత్రద్రోహం చేశాడని ఆయన విమర్శించారు. రాబోయే రోజుల్లో కలిసొచ్చే లౌకిక పార్టీలతో పాటు వామపక్ష పార్టీలతో కలిసి పోటీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈనెల 7నుంచి 17తేదీ వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీపీఎం నాయకులు ఎండి.అబ్బాస్, మోకు కనకారెడినడ, మాచర్ల సారయ్య, సింగారపు రమేష్, అహల్య, రాపర్తిరాజు, చందునాయక్, జోగు ప్రకాష్, చిట్యాల సోమన్న, సుంచు విజేందర్, ఎండి.షబానా, రమేష్, వెంకటేష్, ఏదునూరి మదారు, నాగరాజు, వెంకటేశ్వర్లు, సంపత్ పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త

## ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాలు కొనసాగించాలి

**పాలకుర్తి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాలు కొనసాగించాలని పలువురు అన్నారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండలకేంద్రంలోని ఐలమ్మ కాంస్య విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ విప్లవ పోరాటంలో ఐలమ్మ విరోచితమైన పాత్ర పోషించిందని కొనియాడారు. ఐలమ్మ ప్రతిఘటనోద్యమం తెలంగాణ రైతాంగ పోరాటానికి నాంది పలికిందని, ఐలమ్మ భూ పోరాటం పీడనకు గురైన ప్రజానీకానికి ఉత్తేజాన్ని కలిగించి విప్లవోద్యమం వైపు నడిపించిందని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగానికుమారస్వామి, పార్టీనాయకులు జలగం కుమార్, మహేంద్రరెడ్డి, భాస్కర్, హరీష్, చంద్రయ్య, భుజేందర్, సోమయ్య, సారయ్య పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

**బచ్చన్నపేట, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :**



రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని బచ్చన్నపేట కాంగ్రెస్ నాయకులు ఎంపీటీసీ నల్లగోని పుష్ప, బాలకిషన్‌గౌడ్, జంగిటి విద్యానాథ్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో నియంత పాలన, కుటుంబ పాలన కొనసాగుతుందని, రానున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.500లకే గ్యాస్, సొంతింటి నిర్మాణానికి ఐదులక్షలు, అర్హులైన ప్రతీ ఒక్కరికి పెన్షన్, ఒకేసారి రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అల్వాల రాధ, ఎల్లయ్య, మహాత్మచారి, గౌస్, మోహిన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చల్ల సంతోష్‌రెడ్డి, ఇస్తారి, ఎర్రోళ్ల నర్సింహులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కడియం

**జఫర్‌గడ్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :**



జఫర్‌గడ్ మండల కేంద్రంకు చెందిన మాజీ వార్డుసభ్యులు బైరి నాగరాజు, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు బైరి చంద్రమోహన్ తండ్రి నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పరామర్శించారు. ఈసందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, గ్రామశాఖ అధ్యక్షులు శ్రీధర్‌రాజు, ఎంపీటీసీలు జ్యోతి రజిత, యాకయ్య, స్రవంతి, మొగిలి, శివయ్య, సర్పంచ్ నీరజారెడ్డి నాయకులు బాబు, నర్సింగం పాల్గొన్నారు.




# పూసల కులస్థులు త్వరలోనే శుభావార్త వింటారు.!

**- సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే హామీ**

**- జిల్లా అధ్యక్షులు పసునూటి రాజ్‌కిరణ్ వెల్లడి**

*భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:* భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పూసల కులస్థులు గత కొన్నేళ్లుగా ఎదురు చూస్తున్న కోరికపై త్వరలోనే శుభవార్త వింటారని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పసునూటి రాజ్‌కిరణ్ అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సంఘం



సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ నూతన కమిటీని సభ్యుల అంగీకారం మేరకు ఏకగ్రీవంగా ప్రకటించారు. అనంతరం రాజ్‌కిరణ్ మాట్లాడుతూ పూసల సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్యేను కోరగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. త్వరలోనే సంఘం భవనానికి స్థలంతో పాటు నిర్మాణానికి కూడా చేయూతనిస్తానని హామీ ఇచ్చారన్నారు. జిల్లాలోని కులస్థుల పక్షాన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు స్పష్టం చేశారు. అలాగే, కులస్థులం ఒకతాటిపైకి రావాలని, రాబోయే రోజుల్లో సంఘానికి చేదోడువాదోడుగా నిలిచి అభివృద్ధికి సహకరించే వారికి అండగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టణ నూతన కమిటీలో పట్టణ అధ్యక్షుడిగా ముదురుకోళ్ల సమ్మయ్య, గౌరవ అధ్యక్షులుగా ముదురుకోళ్ల నాగులు, ఉపాధ్యక్షులుగా పసులోటి సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా పసులోటి రాము, కోశాధికారిగా ఆవుల రవి, సలహాదారుగా చీర్ల యాదగిరిలు ఎన్నిక కాగా.. కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గొర్లవీడులో చాకలి ఐలమ్మ వర్ధంతి

*భూపాలపల్లిరూరల్, సెప్టెంబర్10, ప్రభాతవార్త*



భూపాలపల్లిరూరల్ మండలంలోని గొర్లవీడు గ్రామంలో ఆదివారం చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ తాటికంటి శంకర్, ఉప సర్పంచ్ ఎండి మైనోద్దీన్, నాయకులు నలిమెల సదయ్య, ఉప్పుల రమేష్, రజక సంఘం నాయకులు పైళ్ల రాజయ్య, వెంకటి, రాపాల సంతోష్, సంపత్, కోమురయ్య, సందీప్, బీక్షపతి, కోమురయ్య తదితరులు చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులుగా బట్టు విజయ్‌కుమార్

*భూపాలపల్లి, సెప్టెంబర్10, ప్రభాతవార్త*



ఎంఆర్‌పిఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా బట్టు విజయ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయటం జరిగిందని జిల్లా ఇంచార్జీ కందికట్ల విజయ్ మాదిగ తెలిపారు. గత 14 సంవత్సరాల నుండి బట్టు విజయ్‌కుమార్ మంద క్రిష్ణమాదిగ నాయకత్వంలో ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులుగా, నియోజక వర్గ ఇంచార్జీగా, జిల్లా కన్వీనర్‌గా పనిచేసి ఇచ్చిన పనిని భాధ్యతగా పనిచేసినందున జిల్లా అధ్యక్షులుగా నియమించటం జరుగుతుందని కందికట్ల విజయ్ ప్రకటించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేకల రమేష్, ఉపాధ్యక్షులుగా దోర్నాల రాజేందర్, కార్యదర్శిగా కొలుగూరి మహేష్‌లను నియమించినట్లు తెలిపారు.

## పదిరావూరికి దక్కిన అరుదైన గౌరవం

*అశ్వాపురం, సెప్టెంబర్10, ప్రభాతవార్త.*

మండల పరిధిలోని మొండికుంటకు చెందిన వాస్తు జ్యోతిష్యం ఇంటర్నేషనల్ డాక్టరేట్ గ్రహీత పదిరావూరి శ్రీనివాసాచారికి అరుదైన గౌరవం దక్కింది. శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన అంతర్జాతీయ వాస్తు జ్యోతిషం పండితుల సభలో పదిరావూరిని టిటిడి స్టేట్ చైర్‌పర్సన్‌గా నియమిస్తూ దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చేతులమీదుగా నియామకపు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పదిరావూరికి సర్టిఫికెట్ ఆఫ్ ఆస్ట్రాలజికల్ అఛీవ్‌మెంట్, 2023సంవత్సరపు ఆస్ట్రాలజికల్ ఫేమ్ అవార్డు, జ్యోతిష శ్రేష్టం, జ్యోతిష జ్ఞాన రత్న అవార్డులు ప్రదానం చేసి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపి గురుమూర్తి, టిటిడి బోర్డు చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఆనందసిద్ది వ్యవస్థాపకులు వి అనంత్, తిరుపతి మున్సిపల్ కార్పోరేషన్ రెవెన్యూ ఆఫీసర్ కె ఎల్ వర్మ, బీజేపీ స్పోర్ట్స్ పర్సన్ వినీత్ గూంకా, ప్రొఫెసర్ కె హరిహరన్, ప్రొఫెసర్ శ్రీవిద్య హరిహరన్ అవార్డు గ్రహీతలు, అంతర్జాతీయ వాస్తు జ్యోతిషం పండితులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి

*అశ్వాపురం, సెప్టెంబర్10, ప్రభాతవార్త.*

వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని ఆదివారం అఖిలపక్షం ఆధ్వర్యంలో మొండికుంటలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రజకసంఘం నాయకులు చెన్నూరి వీరభద్రం ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్ మాట్లాడుతూ నిజాం నిరంకుశత్వంగా రాజ్యమేలుతున్న కాలంలో భూస్వాముల అకృత్యాలను ధీటుగా ఎదుర్కొనేందుకు కమ్యూనిస్టు భావజాలాన్ని ఎంచుకొని పేదప్రజలను భూమికోసం, భుక్తికోసం వెట్టిచాకిరి నుండి విముక్తికోసం రజాకార్లను, భూస్వాములను ఎదురొడ్డి పోరాడిన వీరవనితగా ఐలమ్మను కొనియాడారు.

## ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాలు

**- సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బ్రహ్మచారి, ఏజే రమేష్**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్10:*



తెలంగాణ పోరాట యోధురాలు, వీరనారి ఐలమ్మ స్ఫూర్తితో స్కీం వర్కర్లు, శ్రామీక మహిళలు సమస్యలపై పోరాటాలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బ్రహ్మచారి, ఏజే రమేష్ అన్నారు. ఆదివారం వీరనారి చాలకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. భూస్వాముల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరవనిత ఐలమ్మ అన్నారు. తొలుత ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటమ్మ, ధనలక్ష్మి, సత్య, బండారు రవికుమార్, గద్దల శ్రీనివాస్, పిట్టల అర్జున్, వీరన్న, రేణుక, చిలకమ్మ, కొడిశాల రాములు, శ్రీనివాస్, ఈశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మతం ప్రజలయొక్క వ్యక్తిగత అంశం

**- తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం**

**రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్10:*

మతం ప్రజలయొక్క వ్యక్తిగత అంశమని, ప్రజల మధ్య వైశమ్యాలను రెచ్చగొట్టడం కోసం బీజేపీ మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు గోల్డెన్ ఫంక్షన్‌హాలు నందు నిర్వహించిన సీఐటీయూ శిక్షణా తరగతుల్లో పాల్గొని మతోన్మాదం అనే అంశంపై మాట్లాడారు. కార్మికవర్గం ఐక్యతకు మతోన్మాదం ప్రథమశత్రువుగా ఉందని అన్నారు. కార్మికవర్గం మతోన్మాదానికి వ్యతిరేకంగా మరింత పట్టుదలతో ఐక్యంగా పోరాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బ్రహ్మచారి, టీజే.రమేష్, పద్మ, వెంకటమ్మ, అర్జున్, వీరన్న, ధనలక్ష్మి, సత్యం, రేణుక, చిలకమ్మ, హేమలత, నర్సింహారావు, ఉపేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వవిప్ రేగా గెలుపుకోసం ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్10:*



ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మళ్లీ ఎమ్మెల్యేగా గెలుపొందాలని కోరుతూ మణుగూరు మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు, పద్మశాలీ సేవాసంఘం అధ్యక్షులు డాక్టర్ దుస్సా సమ్మయ్య ఆదివారం గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మండలంలోని పలుగ్రామాల్లో గల గ్రామదేవతలను దర్శించుకొని పినపాక బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి రేగా కాంతారావు భారీమెజార్టీతో గెలుపొందాలని కోరుతూ అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేగా అభిమానులు, పలువురు పద్మశాలీసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్10:*




మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం కమలాపురం గ్రామంలో ఇటీవల కురిసిన భారీవర్షాలకు ఇండ్లు కూలిపోయి నిరాశ్రయులుగా మారిని మునిగెల మహాలక్ష్మికి బియ్యం, బట్టలు, నిత్యావసర సరుకులను అందజేశారు. అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు, సెక్రెటరీ మీరా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీతోనే సమగ్రఅభివృద్ధి సాధ్యం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్10:*

కాంగ్రెస్‌పార్టీతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని పినపాక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మున్సిపాలిటీలో నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్‌పార్టీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. హస్తం పార్టీ గెలిస్తే ప్రజలకు మేలుజరుగుతుందని అన్నారు. తొలుత మణుగూరు మునిసిపాలిటీ పరిధిలోని శేషగిరినగర్, మండలంలోని కూనవరం గ్రామాల్లో నిర్వహించిన గడపగడపకు కార్యక్రమంలో సుమారు 220మంది కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఆయన అందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల వైస్‌ఎంపీపీ కేవీరావు, ఉపసర్పంచ్‌లు బాజీ, జి.కనకయ్య, వి.వెంకట్రావుగౌడ్, తరుణ్‌రెడ్డి, మండల నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, పాల్వంచ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడికి పెరుగుతున్న ప్రజాదరణ...

## - నియోజకవర్గంలో డాక్టర్ గోలి మోహన్ విస్తృత పర్యటన

వేములవాడటౌన్, ప్రభాతవార్త : ప్రజా సేవయే పరమావధిగా రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేయాలనుకుని ప్రజల మనిషిగా మన్ననలు పొందిన డాక్టర్ గోలి మోహన్‌కు రోజు రోజుకు ప్రజాదరణ పెరిగిపోతోంది. వేములవాడ నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో పర్యటించి ఒక బీసీ బిడ్డగా అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ నియోజకవర్గంలోని ప్రతిఒక్క కుటుంబానికి అండగా ఉంటూ యువతకు సరైన మార్గంలో



ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, గల్ఫ్ కార్మికులకు భరోసానిస్తూ అన్ని వర్గాల మెప్పు పొందుతున్నారు. వేములవాడ శాసన సభ్యునిగా పోటీ చేయాలనే కృత నిశ్చయంతో ఉన్న గోలి మోహన్‌కు ప్రజల నుండి మద్దతు పెరగడంతో కార్యకర్తలు, ప్రజలు మహిళలు, అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గోలి మోహన్ మాట్లాడుతూ తుదిశ్వాస ఉన్నంత వరకు ప్రజాసేవ చేస్తానని, నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో తిరిగి ప్రజల అవసరాలు తెలుసుకుని మీ పిల్లల భవిష్యత్తుపై ముందడు వస్తున్నానని మనలాంటి మధ్యతరగతి వారిని ఎవరూ పట్టించుకోరని అందుకే మీ భవిష్యత్తు నాది అంటూ భరోసా ఇస్తున్నారు. త్వరలో అందరి మద్దతుతో ఒక మంచి నిర్ణయం తీసుకుని ముందుకు సాగుదామని, మీ ప్రేమానురాగాలు ఎల్లవేళలా ఉండాలని నన్ను మీ బిడ్డగా ఆశీర్వదించి ముందుకు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించాలి

తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండల కేంద్రంలో తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్స వాలు ఆదివారం నుండి ప్రారంభించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఐలమ్మ వర్ధంతి సభలు, 12వ తేదీన జిల్లా వ్యాప్తంగా బైక్ ర్యాలీ, సెప్టెంబర్ 17 ముగింపు సందర్భంగా



సిరిసిల్ల పట్టణం బివైనగర్‌లో బహిరంగ సభ వీర తెలంగాణ వీధి నాటిక ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందన్నారు. భూమి కొరకు, భుక్తి కొరకు తెలంగాణ విముక్తి కొరకు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిజాం నిరంకుశ ప్రభుత్వం రజాకర్లతో దొరలు భూస్వాములతో తెలంగాణ ప్రజలపై చేసిన దౌర్జన్యాలకు వ్యతిరేకంగా వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం చేసిందన్నారు. తెలంగాణను నైజాం నిరంకుశ పాలన నుండి విముక్తి చేసింది కమ్యూనిస్టులే అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, సూరం పద్మ, శ్రీరాం, సదానందం, ఎలిగేటి రాజశేఖర్, శ్రీరాం రమేష్, చంద్ర కనకయ్య, రాందాస్ స్వప్న, దాసరి రూప, బెజిగం సురేష్, కంది మల్లేశం, సందుపట్ల పోచమల్లు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ప్రదాత చిట్యాల ఐలమ్మ: మానస

తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండల కేంద్రంలో ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి ఆధ్వర్యంలో చిట్యాల(చాకలి) ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు స్ఫూర్తి ప్రదాత అన్నారు. చిట్యాల ఐలమ్మను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడగల



మానస రాజు, సర్పంచ్ అంకారపు అనిత రవీందర్, ఎంపిటిసి కోడి అంతయ్య, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గజబీంకార్ రాజన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సద్ద రోజ, జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి రామాగౌడ్, వార్డు సభ్యులు రెడ్డి పర్శరాములు, ఆసాని లక్ష్మారెడ్డి, సల్లంగుల బాలకిషన్, క్యారం జగత్, గ్రామశాఖ అధ్యక్షుడు బండి జగన్, హమీద్, మహిళా నాయకురాలు కోడం సంధ్యారాణి, నాయకులు ఆసాని శ్రీకాంత్‌రెడ్డి, నులుగొండ శ్రీనివాస్, నేరెళ్ల అనిల్‌గౌడ్, వెంగళ రమేష్, కొండన్నపేట ఆంజనేయులు, అంకారపు మహేష్, పసుల దుర్గయ్య, అంకారపు మహేందర్, రజక సంఘం నాయకులు బాలయ్య, రామచంద్రం, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా పండుగ...



తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండలంలోని రామన్నపల్లె, నర్సింహులపల్లె గ్రామాల్లో పార్టీ జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్‌రెడ్డి జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారం అని పేర్కొన్నారు. అనంతరం రెండు గ్రామాల్లో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు లింగాల భూపతి, సూర దేవరాజు, గుగ్గిల శ్రీకాంత్, మునిగల రాజు, బాలు, బాలసాని శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి టికెట్‌కై జువ్వాడి దరఖాస్తు



వేములవాడటౌన్, ప్రభాతవార్త : మల్కాజిగిరి అసెంబ్లీ స్థానాలకు బిజెపి టికెట్‌ను ఆశిస్తూ జువ్వాడి వెంకటేశ్వర్‌రావు ఆదివారం హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. చందుర్తి మండలం మూడపల్లి అనంతపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్‌రావు విద్యార్థి దశ నుండే భారతీయ జనతా పార్టీ విద్యార్థి విభాగం ఎబివిపి నాయకుడిగా పనిచేసి గత 15 సంవత్సరాలుగా పార్టీలో కొనసాగుతూ వస్తున్నారు. హైదరాబాద్‌లో హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తూ గడిచిన ఎన్నికల్లోను మల్కాజిగిరి టికెట్ ఆశించారు. వేములవాడ టికెట్ను ఆశిస్తూ దరఖాస్తు చేయడం చర్చనీయాంశంగా మారింది.

## గుండెపోటుతో దుబాయ్‌లో యువకుడు మృతి

తంగళపల్లి, ప్రభాతవార్త : మండలంలోని మండేపల్లి గ్రామానికి చెందిన లింగం పర్శరాములు (38) గత నాలుగు సంవత్సరాలుగా దుబాయ్‌లో అల్జమాల్ కంపెనీ లేబర్ వీసా పనికోసం వెళ్లాడు. జులై మాసంలో 9వ తేదీన దుబాయ్‌కి వెళ్లాడు. శనివారం డ్యూటీకి వెళ్లగా పని ప్రదేశంలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యాడు. మృతునికి కూతురు జశ్విత, తేజ, భార్య అనూషలు ఉన్నారు. తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉన్నారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేలా ఏర్పాటు చేయాలని మంత్రి కేటీఆర్‌ను కుటుంబ సభ్యులు, వేడుకుంటున్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## ఘనంగా ఐలమ్మ వర్ధంతి



బయ్యారం సెప్టెంబరు10 ప్రభాతవార్త: కమ్యూనిస్టు వీరవనిత చాకలి ఐలమ్మ38వ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి సిపిఐ నాయకులు ఘనంగా నివాళ్లులు అర్పించారు. ఆదివారం మండలంలోని గందంపల్లిలో ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకుని పోతామని అన్నారు. నివాళ్లులు అర్పించినవారిలో సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, మండలకార్యదర్శి సారికశ్రీనివాస్, కలింగరెడ్డి, మందనపురాజు, మాగంలోకేష్, బిచ్యా, రాజు, సంజీవరావు, క్రాంతి తదితరులు ఉన్నారు.

## పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక ఐలమ్మ



గార్ల, సెప్టెంబర్10 ప్రభాతవార్త: తెలంగాణ ప్రజల పోరాటా స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక, మహిళలకు స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చిట్యాల ఐలమ్మ అని సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ సాయుధపోరాట వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక మంగపతిరావుభవన్‌లో, ఐద్వ, సిపిఎంపార్టీఆధ్వర్యంలో పినిరెడ్డిగూడెం గ్రామంలో, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మద్దివంచ గ్రామంలో వర్ధంతి వేడుకలను వేర్వేరు కార్యక్రమాలలో వారు ఆమే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు తమభూమిని కాపాడుకుంటు రజాకార్ల, భూస్వాముల ఆగడాలను ధైర్యంగా ప్రతిఘటించి పోరాడిన వీరవనితన్నారు. భూమి, భుక్తికోసం నమ్మిన సిద్ధాంతాలన, ఆశయాల సాధనకోసం ఎన్నికష్టాలు వచ్చిన చలించకుండా పోరాడిన పోరాటస్ఫూర్తిని నేటియువతరం పుణికిపుచ్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరావు, నాయకులు కె.శంకర్, అక్కినపల్లి కృష్ణ, అంబటి వీరస్వామి, గుండేటి వీరభద్రం, నాగేంద్రపవన్, మైసాఅశోక్, రామకృష్ణ, చింతా ఎల్లయ్య, నాగమణి, కొండయ్య, శైలజ, సరోజిని, నాగమణి, బంగారమ్మ, ఝాన్సి,వెంకటరమణ, వసంత, వాణి, కోమల, లక్ష్మి, నాగమ్మ, నరేష్, మహేష్, రాంబాయి, తేజ్‌కుమార్, సాయికృష్ణ, భిక్షం, పుల్లయ్య, ఇద్దయ్య, సిపిఐ నాయకులు భిక్షమయ్య, పిచ్చయ్య, రంగయ్య, భీమ్లా, శ్రీనివాస్, తదితరులున్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల, మండేపల్లి, మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రజాప్రతినిధులు, నాయకులు, రజక సంఘం సభ్యులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ వీరనారి అని అన్నారు. ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్ల మధు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పూసపల్లి సరస్వతి, ప్యాక్స్ చైర్మన్లు బండి దేవదాస్, కోడూరు భాస్కర్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేష్, వెంకట్‌రావు, గసప మదన్‌రెడ్డి, బుస్స లింగం, నక్క రవి, రాజు పాల్గొన్నారు.

# ఆనాటి జ్ఞాపకాలు ఎప్పటికి మధురస్మృతులే

## పూర్వవిద్యార్థుల సమ్మేళనం



నెల్లికుదురు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

ఆనాటి జ్ఞాపకాలు ఎప్పటికి మధురస్మృతులేనని ( 1991..92) విద్యాసంవత్సరంనకు చెందిన నాటి విద్యార్థులు, ఈనాటి పలువురు ప్రముఖులు అన్నారు.మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 1991..92 విద్యాసంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న బాల్యపు పూర్వ విద్యార్థుల సమ్మేళనంను దాదాపు 32 సంవత్సరాల తరువాత నిర్వహించుకున్నారు. కాగ నాడు తనతో చదువుకున్న విద్యార్థులు దేశ,విదేశాల్లోను, ప్రభుత్వ,ప్రవేట్ రంగంలోను స్థిరపడినవారు ఆదివారం పాఠశాల ఆవరణలో ఒకేచోట కలుసుకుని సభావేదికపై పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ,ఆనాటి మరుపురాని మధురమైన సంఘటనలు,చిలిపిచేష్టలను గుర్తుకు తెచ్చుకుని అద్యాంతం ఉల్లాసంగా,సంతోషంగా గడిపారు.ఈ క్రమంలో తమకు విద్యానేర్పిన నాటి గురువులు తమపట్ల చూపిన అభిమానానికి,తమ జీవతంలో నిలిపిన క్రమశిక్షణకు ఆపూర్వ విద్యార్థులు నమస్కారం వందనంతో సంస్కారం మేళవించి పిచ్చిరెడ్డి,రంగారెడ్డి,సుధాకర్, సొమయ్యలతో పాటు పలువురు గురువులను పేరుపేరునా శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఇదే బడి చదువులమ్మ ఒడిలో గుర్తుకోస్తున్నాయంటూ.. .అనంద బాష్పాలతో వారి గత అనుభవాలను,క్లాస్ మెంట్సు, బెంచి మెంట్సుతో ఆత్మీయ ఆలింగనంతో ఒకింత ఉద్వేగానికి లోనయ్యారు.అనంతరం పూర్వ విద్యార్థులు ఒకరినొకరు అప్యాయంగా పలుకరించుకుంటూ సరదగా గడిపారు.వివిధ రంగాల్లో తమతమ స్నేహితులు మంచి హోదాల్లో ఉండటం కొందరు స్వయం ఉపాధిలో, మరికొందరు ప్రభుత్వ,ప్రవేట్ ఉద్యోగాల్లో ఉండటం ఎంతో అనందాన్ని ఇచ్చిందన్నారు.అందరూ కలిసి సహాపంక్తి భోజనాలు ఆరగించి,నూతన ఒరవడితో కూడిన గ్రూఫ్ పోటొలను దిగి కొంగొత్త జ్ఞాపకాలను పథిలం చేసుకున్నారు.చివరగా డాక్టర్ వేదాంతం శ్రీదేవి ఆధ్వర్యంలో యోగా ద్యానం సంబందించిన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.నాటి పూర్వవిద్యార్థులు ఆండెం క్రిష్ణ,అశోద బాస్కర్,శింగంశెట్టి వెంకన్న,హరిసింగ్, పులి సాంబయ్య, సంపత్, శ్రీలత, వాణిశ్రీ, ఇందిరా, మాధవి, రావుల రమేష్, చెడుపాక వెంకన్న, కళాధర్,లోకేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## బిజేపి ఎమ్మెల్యే టికేట్ నాకే కేటాయించాలి

ఇనుగుర్తి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



మానుకోట నియోజకవర్గం నుండి బిజేపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలుపడటానికి టికేట్ నాకే కేటాయించాలని మండలంలోని మీఠ్యాతండాకు చెందిన గుగులోతు రాజన్న హైద్రబాద్‌లోని బిజేపి పార్టీ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మానుకోట నియోజకవర్గానికి స్థానికునిగా ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తినని,నాకు పార్టీ టికేట్ ఇచ్చి అవకాశం ఇస్తుందని భావిస్తున్నామన్నారు.

## చాకలి ఐలమ్మ స్పూర్తితో భూ పోరాటం

మహాబూబాబాద్,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

చాకలి ఐలమ్మ స్పూర్తితో భూ పోరాటం చేయాల్సిన తరుణం ఆసన్నమౌతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో భూపోరాట పట్టణకమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ.....భూ పోరాటానికి నాంది పలికిన తొలి వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు.వంగి దండాలు పెట్టె రోజుల్లో సింహంలా గర్జించిందన్నారు.ఆమే తెగింపుతోనే వెట్టిచాకిరి ముగింపుకు వచ్చిందన్నారు.నేటి భూ పోరాటాలకు ఐలమ్మను ప్రేరణగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య,సిపిఎం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్,ప్రజా నాట్యమండటి జిల్లా నాయకులు నక్క సైదులు,నాయకులు కొమ్ము శ్రీను,నూనె శ్రీను,మచ్చ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉపాద్యాయురాలుకు సన్మానం

నర్సింహులపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



బాలాజీ గార్డేన్‌లో ఆదివారం ట్రెస్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్తమ ఉపాద్యాయులకు సన్మాన కార్యక్రమానికి మహాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ హాజరై చేతుల మీదుగా ఉత్తమ ఉపాద్యాయులను సన్మానించారు.సన్మాన గ్రహీతల్లో మండలానికి చెందిన ఉపాద్యాయురాలు ఎరనాగి సుఖన్య దంతాలపెల్లి మండల కేంద్రంలోని అక్షర పాఠశాలలో పనిచేస్తున్న క్రమంలో గురుపుజోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. పాఠశాల కరస్పాన్‌డెంట్ యాకయ్య,వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్,ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

మహాబాద్ రూరల్,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



మండలంలోని మల్యాల గ్రామంలో చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సిపిఎం మండల కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి తెలిపారు.ఆదివారం కొడిదల రామ్మూర్తి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై ఆయన మాట్లాడుతూ....భూస్వామ్య వ్యతిరేఖ పోరాట ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు.రానున్న రోజుల్లో పేద ప్రజలు భూమికోసం,భుక్తికోసం వీరనారి చాకలి ఐలమ్మ స్పూర్తితో భూపోరాటాలు ఉదృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చందా నర్సింహారావు, కొడిదెల రాములు, సురేష్, శంకర్, మల్లయ్య, చెన్నయ్య,కిరణ్,వెంకన్న,యాదగికి,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఎస్ఎస్ఏ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

నెల్లికుదురు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



విద్యావ్యవస్థలో క్షేత్రస్థాయిలో కీలకపాత్ర పోషిస్తున్న సర్వేశిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ)ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని పిఆర్‌టియు మండల అధ్యక్షులు సొంటిరెడ్డి యుగేందర్‌రెడ్డి అన్నారు. గత 10రోజులుగా తమను క్రమబద్ధీకరించాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయం ముందు చేస్తున్న దీక్ష శిభిరానికి సంఘీభావం ప్రకటించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీధర్,సంఘబాద్యులు లింగమూర్తి, కుమారస్వామితోపాటు పలువురు పాల్గొన్నారు.

## బిసిల హక్కులకు పోరాడుదాం

నెల్లికుదురు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



జనాభలో అధికశాతం ఉన్న బిసిలకు జరుగుతున్న నష్టాన్ని చూస్తు ఊరుకునేది లేదని,బిసిల హక్కులకై పోరాడుదామని బిసి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు ప్రభాకర్‌గౌడ్ అన్నారు.ఆదివారం ఈ మేరకు విలేకరులతో మాట్లాడుతూ...బిసిల హక్కుల సాధనకై జిల్లా కేంద్రంలో బిసిసంఘం జిల్లా అధ్యక్షులు గుండగాని వేణు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వరకు బారీ ర్యాలీ నిర్వహించి,హైద్రాబాద్ సరూర్‌నగర్‌లో నిర్వహించుకునే బిసి గర్జనకు తరలివెళ్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు బిసి నాయకులు పాల్గొన్నట్లు తెలిపారు.

## మానుకోట గిరిజన బిడ్డకు అరుదైన గౌరవం

మహాబూబాబాద్,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



మానుకోట గిరిజన ముద్దుబిడ్డ మాజీ కేంద్ర మంత్రి బలరాంనాయక్‌కు ఏఐసిసి తెలంగాణ ఇంప్లీమెంటేషన్ కమిటీ చైర్మెన్‌గా నియమిస్తు శనివారం ఏఐసిసి నుండి ఉత్తర్వ్యాలు రావడంతో ముద్దు బిడ్డ బలరాంనాయక్‌కు ఆరుదైన గౌరవం దక్కిందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వార్త ప్రతినిధితో బలరాం నాయక్ మాట్లాడుతూ....ఏఐసిసి తరుపున చేయాల్సిన పార్టీ కార్యక్రమాలు అమలు కమిటీ చైర్మెన్‌గా,మెనిపెస్టో కమిటీ సభ్యుడుగా నియామకం కోసం కృషిచేసిన సోనియాగాంధీ, మల్లిఖార్జున ఖార్గే, రాహుల్‌గాంధీ,మాణిక్‌రావు ఠాక్రే,బట్టి విక్రమార్క,రోహిత్ చౌదరిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై నమ్మకంతో అప్పగించన బాద్యతను తూచా తప్పక పాటిస్తూ,తెలంగాణలో కాంగ్రేస్ పార్టీని అధికారంలోకి తేవడానికి కృషిచేస్తామన్నారు.

# మహిళను సఖీ కేంద్రంలో అప్పగించిన పోలీసులు

**గంగారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

మండలంలోని బావురుగొండ గ్రామంలో గుర్తుతెలియని మహిళ సంచరిస్తున్న విషయమై అందిన ఫిర్యాదు మేరకు గ్రామానికి వెళ్లి ఆ మహిళను విచారించగా తన చిరునామాను సక్రమంగా తెలియజేయకపోవడంతో ఆమెను జిల్లా కేంద్రంలోని సఖి సెంటర్‌కు తరలించినట్లు ఎస్‌ఐ దిలీప్ తెలిపారు. గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ముడిగ రాంచంద్రు తమ గ్రామంలో కొత్తగా ఓ మహిళ తిరుగుతున్నదని, ఆమెకు తెలుగు రాకపోవడంతో వివరాలు తెలుసుకోలేకపోతున్నామని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆ గ్రామానికి హెచ్‌సి లక్ష్మినర్సు, పిసి రాజశేఖర్‌లను విచారణకు పంపించడం జరిగిందని, ఆమెను విచారించగా తన పేరు బుధవాడ భుదిరి, భర్త పేరు పోజల్ అని తమది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆల్లపల్లి అని తెలిపిందని ఎస్‌ఐ తెలిపారు. అయితే వెంటనే ఆ గ్రామానికి గుండాల పోలీస్‌స్టేషన్‌కు సమాచారమిచ్చి వివరాలు సేకరించే ప్రయత్నం చేసినప్పటికీ ఎటువంటి సమాచారం లభించ లేదని, దీంతో ఆ మహిళకు వసతి, భద్రత దృష్ట్యా మహబూబాబాద్‌లోని సఖీ కేంద్రానికి తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఈ మహిళ సంబంధీకులు



ఎవరైనా ఉంటే గంగారం పోలీస్ స్టేషన్‌లో లేదా తనను ఫోన్ ద్వారా (8712 656966) సంప్రదించాలని ఎస్‌ఐ దిలీప్ కోరారు.




# బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కత్తి స్వామి

**సన్మానించిన పార్టీ శ్రేణులు**

**గూడూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన ఎంపిటిసి సభ్యుడు, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కత్తి స్వామిని నియమిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ఈమేరకు టిపిసిసి ఆధ్వర్యంలో ఈనెల 9న హైదరాబాద్‌లో నిర్వహించిన పార్టీ బ్లాక్, మండల అధ్యక్షుల శిక్షణా శిబిరానికి రాష్ట్ర అధిష్టానం ఆహ్వానం మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడి హోదాలో కత్తి స్వామి శిక్షణశిబిరంలో పాల్గొన్నారు. కొన్ని మాసాల క్రితం కాంగ్రెస్‌పార్టీ సంస్థాగత ఎన్నికల



ప్రక్రియలో భాగంగా గతంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పని చేసిన నూనావత్ రమేష్‌నాయక్‌ను మండల అధ్యక్షుడిగా నియమించారు. ఈ పరంపరలో మండల అధ్యక్షుడిగా కొనసాగిన కత్తి స్వామికి బ్లాక్ అధ్యక్షుడిగా అవకాశం ఇవ్వనున్నట్లు అప్పట్లోనే ప్రచారం జరిగినప్పటికీ అధిష్టానం అధికారికంగా ప్రకటించకపోవడంతో ఈ వ్యవహారం ఇన్నిరోజులు పెండింగ్‌లో ఉంది. కాగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడి హోదాలో శిక్షణా శిబిరానికి ఆహ్వానం రావడం, అక్కడ ఐడి కార్డు కూడా జారీ చేయడంతో ఆయన నియామకం ఖరారైనట్లయింది. దీంతో స్థానిక పార్టీ నాయకులు, ఆయన అనుచరగణం హర్షం వ్యక్తం చేసారు. శిక్షణా శిబిరంలో పాల్గొని గూడూరుకు చేరుకున్న కత్తి స్వామిని స్థానిక పార్టీ నాయకులు ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సన్మానించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ కార్యదర్శి బీరం శ్రీపాల్‌రెడ్డి, మైనారిటీసెల్ నాయకుడు యాకుబపాషా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంటి స్వామి, జిల్లా నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్, రాసమల్ల యాకయ్య, గోపగాని యాదగిరి, నాగెల్లి వీరస్వామి, దోమ సతీష్, కోరె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో చాకలి ఐలమ్మ వర్ధంతి



**గూడూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

చాకలి ఎస్సీ సాధన సమితి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధపోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని ఆదివారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, వెట్టిచాకిరి విముక్తికి ఐలమ్మ చేసిన పోరాట స్మృతులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సాధనసమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎదునూరి వెంకటేశ్వర్లు, రాసమల్ల యాకయ్య, సిరికొండ సాయిలు, రాసమల్ల యాదగిరి, మడిపెద్ది శ్రీనివాస్, భాస్కర్, తగళ్లపల్లి కృష్ణ, సునిల్, బుచ్చిరాములు, రాసమల్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్‌పార్టీ మండల కార్యదర్శి బీరం శ్రీపాల్‌రెడ్డి, గోపగాని యాదగిరి పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బలరాంనాయక్ పరామర్శ



**గూడూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్ ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను, అనారోగ్యంతో భాధపడుతున్న పార్టీ కార్యకర్తలను ఆయన కలిసి పరామర్శించారు. వారికి మనోధైర్యాన్నిస్తూ ఆర్థికసాయమందించారు. మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన ఆవుల వెంకన్న, బ్రాహ్మణపల్లి శివారు ఇప్పలతండాకు చెందిన బానోతు లచ్చిరాంలు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బలరాంనాయక్ వారికి ఆర్థికసాయమందించారు. అదే విధంగా గూడూరుకు చెందిన రుద్ర తిరుపతి, పిట్టల సుభద్రలు అనారోగ్యంతో భాధపడుతున్న క్రమంలో వారిని కూడా కలిసి పరామర్శించారు. ఆర్థికసాయమందించారు. ఆయనవెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, బీరం శ్రీపాల్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, చంటి స్వామి, ఎండి రసూల్, మండల మల్లేష్, ఎలమందల శ్రీనివాస్, రాసమల్ల యాకయ్య, ఎలికట్టె వెంకన్న, సమ్మెట శ్రీనివాస్ పాల్గొన్నారు.

**బలరాంనాయక్‌ను సన్మానించిన పార్టీ శ్రేణులు..**

ఎఐసిసి తెలంగాణ అమలు కమిటి చైర్మన్‌గా, మెనిఫెస్టో కమిటి సభ్యుడిగా నియామకమైన తర్వాత తొలిసారిగా ఆదివారం గూడూరు మండలానికి విచ్చేసిన మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్‌ను కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి నివాసగృహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బలరాంనాయక్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కత్తి స్వామితో పాటు పలువురు ఆపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి ఇళ్లకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

**గూడూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



మండలంలోని ఏపూరు గ్రామ పంచాయతి పరిధిలోని ఆవాస ప్రాంతాల్లో గృహలక్ష్మి పథకం కింద లబ్ధిదారులు చేపడుతున్న గృహ నిర్మాణాలకు మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆదివారం భూమిపూజ చేసారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసారు. ఆ గ్రామానికి చెందిన ఎస్టీవిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్య క్షుడు రామన్ననాయక్‌కు కూడా గృహలక్ష్మి పథకం మంజూరు కాగా ఎమ్మెల్యే శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మౌనికదిలీప్‌నాయక్‌తో పాటు బిఆర్‌ఎస్‌పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## యూత్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శివకృష్ణ

**గూడూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గూడూరుకు చెందిన హెచ్చు శివకృష్ణ నియామకమయ్యారు. ఈమేరకు యూత్ కాంగ్రెస్ జిల్లా అద్యక్షుడు కంకర అయ్యప్పరెడ్డి ఆదివారం శివకృష్ణకు నియామకపత్రం అందజేసారు. ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్‌పార్టీలో కొనసాగుతూ గతంలో పట్టణ, మండల యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా పార్టీకి సేవలందించానని, తనను గుర్తించి నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ కార్యదర్శిగా తన నియామకానికి సహకరించిన జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులకు శివకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

## బిసి గర్జన సభకు తరలివెళ్లిన నాయకులు



**కేసముద్రం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

హైదరాబాద్‌లోని సరూర్ నగర్ పరేడ్‌గ్రౌండ్స్‌లో ఆదివారం తెలంగాణ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బిసి గర్జన సభకు కేసముద్రం నుండి ఆ సంఘ నాయకులు, బిసి శ్రేణులు తరలి వెళ్లారు. గర్జన సభకు తరలివెళుతున్న వారి వాహనాలను బిసి సంఘం రాష్ట్ర నాయకుడు నీలం దుర్గేష్, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ చందా గోపిలు కేసముద్రం జ్యోగిబాపూలే సెంటర్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బిసి నాయకులు జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చందా గోపి మాట్లాడుతూ జిల్లా నుండి 500 మంది బిసి ప్రతినిధులు గర్జన సభకు తరలివెళుతున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు బిసిలకు 60 శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు లింగాల పిచ్చయ్య, పాపోలు శ్రీనివాస్, కమటం స్వామి, సింగంశెట్టి ఏకాంతం, గుల్లపల్లి రాజేష్, తుంపిల్ల వెంకన్న, కుదురపాక ఉపేందర్, తోట నాగయ్య, పూజరి సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**గంగారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన జిసిసి సేల్స్‌మన్ బర్లజోగయ్య భార్య బర్ల లక్ష్మి, మండలంలోని కామారం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు సన్న దశరథంలో ఇటీవల మృతి చెందగా ఆదివారం నిర్వహించిన వారి దినకర్మల కార్యక్రమానికి హాజరైన ఆదివాసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సువర్ణపాక పాపారావు ఆధ్వర్యంలో ఆ సంఘ ప్రతినిధులు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు, మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దశరథం కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ముడిగ రాంచందర్, మండల అధ్యక్షుడు మొల్కం లక్ష్మినర్సు, జెజ్జరి లక్ష్మినర్సు, నూనెం పూర్ణచం ద్రరావు, సన్న సమ్మయ్య, ఎస్ రమేష్, ఇర్ప బుచ్చిరాములు, ఈసం శ్రీనివాస్, చుంచ మహేందర్ పాల్గొన్నారు.



# ఎన్నికల కోసం గ్రామానికి వస్తే ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని తరిమికొడతాం

**కౌకొండలో విలేకరుల సమావేశం ఏర్పాటు చసిన అఖిలపక్ష నాయకులు**

**సంక్షేమ పథకాలు అధికార పార్టీ వారికే ఇస్తున్నట్టు ఆరోపణలు**

**అధికారుల సర్వేలతో పథకాలు అమలు చేయాలి**



నడికూడ,ప్రభాతవార్త:

పరకాల నియోజక వర్గం నడికూడ మండలం కౌకొండ గ్రామంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని,ఏ ఒక్క ప్రభుత్వ పథకం పేదలకు అందించలేదని ఎన్నికల కోసం గ్రామానికి వస్తే ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని తరిమికొడతామని గ్రామంలో అఖిలపక్ష నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రేస్,బీజేపి,ధర్మసమాజ్ పార్టీ, బీఎస్పీ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని మాట్లాడారు. ఏ ఒక్క పార్టీ కూడా ఒక తాటి మీదకు రాదని అవినీతి,అక్రమాలు జరిగినపుడే అన్ని పార్టీలు ఏకమై పోరాడుతాయని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహలక్ష్మి, దళిబందు,బీసి బందు పథకాల లిస్టులో కౌకొండ గ్రామంలో కేవలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకుల పేర్లు మాత్రమే ఉన్నాయని వారు ఆరోపించారు.గత ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అన్ని వర్గాల వారికి ముందుగా నిరుపేదలకు అందించిందని కాని కౌకొండ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు బహిరంగంగానే ప్రభుత్వ పథకాలు బీఆర్ఎస్ నాయకులకే చెందుతాయని చెబుతున్నట్టుగా వారు ఆరో పించారు. అడిగితే కేసులు పెట్టించాలని చూస్తున్నారని అన్నారు.ప్రభుత్వ పథకాలను అధికారుల సర్వేతో లబ్దిదారులను ఎంపిక చేసి అన్ని పార్టీలతో గ్రామసభ ఏర్పాటు చసి తీర్మాణం చేయాలని వారు డిమాండ్ చేశారు.నియోజక వర్గంలో అభివృద్ధి ప్రధాత అని చెప్పుకునే ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అధికారుల సర్వేతో పథకాలు అమలయ్యేలా చూడాలని లేని యెడల ఇలాంటి వాటిని ప్రోత్స హించినట్లయితే గ్రామంలో ఎలాంటి కార్యక్రమాలకు వచ్చినా అఖిలపక్షం అందరం అడ్డుకుంటామని హెచ్చరించారు.అలాగే గ్రామంలో బీఆర్ఎస్ నాయకుల మద్య సమన్వయం లేకపోవడం వలనే గ్రామానికి వచ్చే అభివృద్ధి పనులు పక్క గ్రామాలకు వెళ్లడం జరుగు తుంద న్నారు.కేవలం శిలాఫలకాలకు, ప్రారంభా లకు మాత్రమే సరిపో యిందని పనులు మందుకు సాగడం లేదన్నారు.గ్రామపంచాయతీ భవనం పూర్తి చేసి ప్రారంభించడం లేదన్నారు. కౌకొండ గ్రామంలో గృహలక్ష్మి, దళితబందు,బీసి బందు పథకాలు అది కారుల సర్వేలతో లిస్టు ఫైనల్ చేయాలని లేనట్లయితే ఎంపిడిఓ, కార్యాలయం, కలెక్టర్ కార్యాలయం ముందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యం ముందు దర్నా కార్యక్రమాలు చేపడు తామని హెచ్చ రించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ముందుగా నిరుపేదలకు అందేలా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చూడాలని లేనట్లయితే నియోజక వర్గంలో ప్రతి గ్రామంలో మండలంలో మా పోరాటం ఆగదని కౌకొండ గ్రామం నుండే ఈ పోరాటానికి నాంది అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి పూరెళ్ళ రమేష్,కంగ్రేస్ పార్టీ గ్రామ కమిటి అద్యక్షుడు మేకల చిరంజీవి,బీజేపి నడికూడ కార్యదర్శి మేకల నరేష్,బీఎస్పి రాష్ట్ర కార్యదర్శి రాజు పూలమాల,వివిద పార్టీల నాయకులు పేర్వాల భాస్కర్,మేకల యుగెందర్, ముక్కెర రాజేష్,దౌల్తాబాజి రాజేష్,గోల్కొండ అభినాష్, చుక్క కుమార్,చుక్క రత్నాకర్, విష్ణు, ప్రవీణ్, శ్రీకాంత్, రాజేష్, దినేష్,నరేష్, రాజుకుమార్, శ్రవణ్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇదేం చోద్యం..!

**- ఆర్టీసీ బస్టాండ్‌లో అధ్వాన్నంగా మరుగుదొడ్లు**

**- తలుపులు లేకుండా నిర్వహణ.. వెదజల్లుతున్న దుర్గంధం**

**- ప్రయాణీకుల అవస్థలు.. పట్టించుకోని ఆర్టీసీ అధికారులు.?**

**భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్తః**

భూపాలపల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో అధ్వాన్న పరిస్థితి నెలకొంది. ప్రయాణీకులు, ఆర్టీసీ ఉద్యోగుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మరగు దొడ్లు, మూత్రశాలలు కంపు కొడుతు న్నాయి. బస్సు ఎక్కేందుకు వేచి చూసే ప్రయా ణీకులు దుర్వాసనతో ఉక్కిరి బిక్కిరి అవు తున్నారు. గత కొంత కాలంగా వీటి పర్యవేక్షణ గానీ, పట్టించు కునేవారు గానీ లేక పోవడంతో ఆగమ్య గోచరంగా మారింది.




మరుగుదొడ్లకు తలు పులే లేకపోవడంతో మహిళలు వాటిని వినియో గించేందుకు విముఖత వ్యక్తం చేస్తున్నారు. బస్సుల రాక కోసం వచ్చివెళ్లే ప్రయా ణీకుల బాధలైతే మరీ దారుణంగా మారాయి. ఈ మరుగుదొడ్ల ముందరే మంథని, కాటారం, కాళేశ్వరం వెళ్లే బస్ పాయింట్ ఉంది. ఆ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకులంతా ఇదే చోట బస్సులు వచ్చేంత వరకు వేచి చూడాల్సి ఉంటుంది. ఈ క్రమంలో మరుగుదొడ్ల నుంచి వచ్చే దుర్వాసన భరించలేకపోతున్నామని ప్రయాణీకులు వాపో తున్నారు. అలాగే, ఈ విష యంలో ఆర్టీసీ అధికారులు పట్టించు కోవడం లేదనే విమర్శలు కూడా వస్తున్నాయి. ఇప్పటికైనా ఆర్టీసీ అధి కారులు ఈ సమస్యను పరిష్క రించాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

# దేవుడి మీద రాజకీయాలు చేస్తున్నారు

**- టూరిస్టు నాయకుల రాజకీయాలను తిప్పికొట్టండి**

**- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

పాలకుర్తి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :



ప్రజల మనోభావాలను దెబ్బతీసేవిధంగా దేవుడుమీద రాజకీయాలు చేస్తున్నారని రాష్ట్ర పంచా యతీ రాజ్‌శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని వల్మిడి శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ వల్మిడిలో సీతారామచంద్ర స్వామి వారి దేవాల యంలో ఆగమ శాస్త్రాల ప్రకారమే విగ్రహాల పునః ప్రతిష్టాపన జరిగింది. అందులో ఎలాంటి పొరపాట్లు లేవు అన్నారు. కాకతీయ రాజుల తరువాత ఇప్పుడు కేసీఆర్ సహకారంతో పురాణ ఆలయాలను నేనే అభివృద్ధి చేస్తున్న.. టూరిస్టు నాయకుల రాజకీయాలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. వల్మిడిలోని రాములవారి గుడి పురాతనమైనది, ఇక్కడి చరిత్ర ఎంతో ఘనమైనది. నేను ఇక్కడ ఎమ్మెల్యే అయ్యే నాటికి పరిస్థితి ఘోరంగా ఉండేది ఈరోజు ఎలా ఉందో చూడండి అని, 20కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, సీఎం కేసీఆర్ సహకరించారని తెలిపారు.



పాలకుర్తి, బమ్మెర గ్రామాల్లోని అభివృద్ధి పనులకు సీఎం కేసీఆర్‌ను పిలుస్తానని ఆయన తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం ఎంతో చారిత్రాత్మకమైన ప్రాంతం అని ఇలాంటి ప్రాంతాన్ని సీఎం కేసీఆర్ ఆశీస్సులతో చారిత్రక, ఆధ్యాత్మిక, పర్యాటక కారిడార్ చేస్తున్నాం. భారతీయ సంస్కృతి ఆగమశాస్త్రం ప్రకారం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి చేతుల మీదుగా వల్మిడి గ్రామంలో శ్రీసీతారామచంరదస్వామి దేవాలయం నిర్మాణం, ప్రతిష్ఠ జరిగిందని తెలిపారు. పార్టీ కండువాలతో దేవాలయాల్లోకి వచ్చి గుడిలో రాజకీయాలు చేయడం తగదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

## కదంతొక్కిన యువత

భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్తః

భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని ఖాశీంపల్లి గ్రామానికి చెందిన యువత ఆదివారం భారత రాష్ట్ర సమితిలో చేరారు. భూపాలపల్లి మునిసిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు నేతృత్వంలో సుమారు 60 మంది యువత బీఆర్ఎస్‌లో చేరగా.. వారికి



భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంకటరమ ణారెడ్డి కండువా కప్పి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలను చూసి యువతరం తరలిరావాలని కోరారు. రాష్ట్రాభివృద్ధి కేవలం కేసీఆర్, కేటీఆర్‌లతోనే సాధ్యమని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారిలో కొలిపాక రాజు, కెక్కర్ల రాజు, దిలీప్, కోడపాక దీపక్, గండి రోహిత్, ముక్కెర సాయి, బొమ్మ ముకేష్, వినయ్, ప్రదీప్, జోరు ప్రణయ్, తాటి రాజు, గంట రాజు, గంట అనిల్ పాల్గొన్నారు.

# సంక్షేమ బందు అందవాయే!... 57 ఎండ్లోళ్ళకు ఆసరా రాదాయే!!

**పరకాల,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ బందు పథకాలు అర్హులకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అలాగే 57 సంవత్సరాలు నిండిన వారికి ఆసరా పించన్ రెండు సంవత్సరాలుగా మంజూరు కాలేదని ఆందోళన చెందుతున్నారు.ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన దళిబందు కోసం పరకాల ప్రాంత ప్రజలు దరఖాస్తులు చేసుకున్న చాలా మందికి రాలేదని చెబుతున్నారు.బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారి అనుచరులకే లబ్ది చేకూరిందని,అసలైన అర్హులకు రాలేదని ఆరోపిస్తున్నారు.తదనంతరం ప్రకటించిన బీసి బందు కూడా పార్టీ సభ్యత్వం ఉన్నవారికే అందించారని చేతి వృత్తులపై ఆదారపడి బతుకున్న వారికి అన్యాయం చేస్తున్నారు.ఇటీవల ప్రకటించిన మైనార్టీ బందులో కూడా పార్టీకి చెందిన వారికి మాత్రమే అందించారిని రెండేళ్ళ క్రితం మైనార్టీ రుణం కోసం అర్హులు మూడు సెట్ల ధరఖాస్తులు అందించారన చెబుతున్నారు.పరకాల మండలానికి అపుడు 125 మంది అర్హులని చెప్పారు.అపుడు కేవలం 76 మంది ధరఖాస్తు చేసుకోగా ఇపుడు మంజూరు చేయలేదని తెలిపారు.మైనార్టీ బందు ప్రకటించిన సందర్బంగా గతంలో ధరఖాస్తు చేసుకున్న వారిని కూడా పరిగణలోకి తీసుకోని మైనార్టీ బందు అందిస్తామని అన్యాయం చేశారని అరోపిస్తున్నారు.కేవలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారికి సంక్షేమ పథకాలు అన్నచందంగా ఉందంటున్నారు.ఇతర పార్టీలకు చెందిన దళితులు,బీసీలు,మైనార్టీలకు ప్రభుత్వ పథకాలు అందించడం లేదని ఆరోపిస్తున్నారు.

# వైభవంగా కాకతీయ కళావేదిక

నర్సంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణము యందు సిటిజన్ క్లబ్ ఆవరణలో నంది అవార్డు గ్రహీత గాయకులు మద్దికాయల రాంబాబు ఏర్పాటు చేసిన కాకతీయ కళా వేదికలో సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు నల్ల మనోహర్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా జ్యోతి ప్రచురణతో కళా వేదిక ప్రారంభోత్సవం చేయగా హైదరాబాద్ వరంగల్ నుండి వచ్చిన గాన కోకిల కళాకారులు, మద్దికాయల రాంబాబు బృందం 25 మంది కళాకారుల మధుర గీతాలు బాలసుబ్రమణ్యం, సిరివెన్నెల సీతారామ శాస్త్రీ, ఘంటసాల ఇతర సాంప్రదాయ వైభవాన్ని తలపిస్తూ పాటలు పాడగా కళాకారులను అభినందిస్తూ నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు,కళాకారుల ప్రోత్సాహానికి 6 కోట్ల నిధులతో ఆడిటోరియం,జిల్లాలో ఆర్టిస్ట్ కళాశాల ఏర్పాటులో ముందు ఉంటారన్నారు.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు డాక్టర్ అర్షణపెల్లి మోహన్ రావు, ఎర్ర జగన్ మోహన్ రెడ్డి, నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్, ఎండి పాషా, నాగిశెట్టి ప్రసాద్, రాణా ప్రతాప్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి, మేర్గు లక్ష్మణ్ బాబు, వడ్లకొండ సాంబయ్య, కోదాటి వీరస్వామి, పోగుళ్ళ భూపాల్ రెడ్డి, పోలీస్ మల్లయ్య, పెరిక కరుణ పూర్ణచందర్, రాజు, గాయకులు ఎం.వారిజ, పావని, గాయత్రి, సనశ్రీ, శివరంజని నర్మదా, ఇతర గాయకులు, ప్రేక్షకులు, అభిమానులు, మహిళులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జనగామ మెడికల్ కాలేజీ స్థలాన్ని పరిశీలించిన మంత్రి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ఈనెల 15వ తేదీన ఒకేరోజు రాష్ట్రంలోని తొమ్మిది మెడికల్ కళాశాలలను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్న సందర్భంగా రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జనగామ మెడికల్ కాలేజీని సందర్శించి పరిశీలించారు. ఆనాటికి వేగంగా జరగాల్సి న పనులపై మంత్రి ఆరాతీశారు. వేగంగా పనులు నిర్వర్తించాలని ఆదేశించారు. మంత్రి వెంట జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.